
సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
శనివారం • 27 జనవరి 2018 । సంపుటి : 20 సంచిక : 180 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

త్రివర్ణ శోభితం..



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ బ్యారెక్స్‌లో జరిగిన వేడుకల్లో జాతీయ పతాకాన్ని ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు - న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

3లో

కలెక్టర్ ఆశీస్సులతో.. కదలడు.. వదలడు



ఆరేళ్లుగా జిల్లాలోనే తిష్టవేసిన గాజువాక తహశీల్దార్

మంత్రి ఫిర్యాదుపైనా నోయాక్షన్

ఏపీఐఐసీ భూముల కబ్జాకు పక్కా స్కెచ్!



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆశీస్సులు మెండుగా ఉన్న గాజువాక తహశీల్దార్ టి.వేణుగోపాల్ ఆరేళ్లగా జిల్లాలోనే తిష్టవేశాడు. రెండేళ్ల శిక్షణ కోసం ఛీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సిసిఎల్ఎ)నుంచి 2011లో ఇక్కడకు వచ్చిన ఆయన అప్పటి నుంచి కదలడం లేదు.అలాగే తహశీల్దార్ కార్యాలయాన్ని వదలడం లేదు. జిల్లాలో కీలకంగా ఉన్న విశాఖ అర్బన్, రూరల్ ఎమ్మార్వో పదవులను నిర్వహించిన ఆయన అనంతరం గాజువాక తహశీల్దార్‌గా 2014వ సంవత్సరం నవంబర్ నెల 12వ తేదీన చేరారు. నిజానికి అప్పటికే ఆయన తర్ఫీదు గడువు ముగిసింది. ఆ విషయాన్ని జిల్లా అధికారులు సిసిఎల్ఎకు తెలిపి జిల్లానుంచి రిలీవ్ చేయాల్సి ఉంది. అయినా సరే అడ్డగోలుగా గాజువాక తహశీల్దార్‌గా ఆయనను నియమించి జిల్లా అధికారులే ఆయనకు వత్తాసు పలికారు. దీన్ని ఆసరాగా చేసుకొన్న తహశీల్దార్ టి వేణుగోపాల్ తనదైన శైలిలో రెచ్చిపోయారు. రాజకీయ నాయకులను మచ్చికచేసుకొని రెవెన్యూ లొసుగులను బహిర్గతం చేసి నీకింత..నాకింత పద్ధతికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ, ఎపిఐఐసి భూములపైనే వ్యవహారం నడిపారు. దీనికి జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్ సయితం వంతు పాడటంతో ఆయన అగడాలకు అడ్డూఆపూ లేకుండా పోయింది. జిల్లా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇచ్చిన ఫిర్యాదును సయితం కాదని స్వయంగా జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమారే ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసి ఎపిమెడిటెక్ జోన్ నష్టపరిహారం చెల్లింపులో అవక తవకలు జరగలేదని ప్రత్యేకాధికారి వేణుగోపాల్ పక్షాన వకాల్తా పుచ్చుకొని మాట్లాడటం వేణుగోపాల్‌పై కలెక్టర్‌కున్న ప్రేమను బహిర్గతం చేస్తుంది. తహశీల్దార్‌గా వేణుగోపాల్ రెచ్చిపోవడానికి కలెక్టర్ వంతపాడటమే కారణమంటున్నారు. గాజువాక మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను జిరాయితీ భూములుగా మార్చివేస్తూ నిషేధిత ఆస్తుల జాబితాను ఇష్టారాజ్యంగా ట్యాంపర్ చేశారంటున్నారు. ఇదే విషయం ఎపి రిజిస్ట్రేషన్ సవరణ చట్టం సెక్షన్ 22(1)ఎ ద్వారా సబ్‌రిజిస్ట్రార్‌లకు పంపుతున్న జాబితాను పరిశీలిస్తే తేటతెల్లమవుతుంది. కూర్మన్నపాలెం సర్వేనెంబర్ 8/6లో ఎకరా 35సెంట్లు ప్రభుత్వ భూమి ఉంది. ఈ విషయాన్ని అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ వుడా వైస్ చైర్మన్‌కు ఆర్‌సినెం. 3039/2001/ఎఫ్2 తేదీలు 27/4/2007, 9/5/2007న రాసిన లేఖల్లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని తహశీల్దార్ వేణుగోపాల్ మరుగున బెట్టి 8/6ను ఎ,బి సబ్‌డివిజన్‌లుగా విభజిస్తూ 42సెంట్లు భూమి విశాఖ స్టీలుప్లాంట్‌కు ఎలియనేట్ అయినట్టు, మిగిలిన భూమిని జిరాయితీగా పేర్కొంటూ రికార్డులను తారుమారు చేశారు. అంతటితో ఆగకుండా ప్రభుత్వ భూమిలో షెడ్లు

మిగతా 2లో ▶

మందే మాతరం

గణతంత్ర దినోత్సవం రోజున యథేచ్ఛగా మద్యం అమ్మకాలు

విచ్చలవిడిగా లభ్యమైన మాంసం • పట్టించుకోని అధికారులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : రాజ్యాంగం పట్ల, దాని విలువ పట్ల, అమరుల త్యాగాల పట్ల కొందరికున్న అంకింత భావం ఎంతటిదో ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మరోసారి రుజువైంది. నగర వ్యాప్తంగా శుక్రవారం మద్యం ఏరులైపారింది. మాంసం విచ్చలవిడిగా అమ్ముడై పోయింది. నిబంధనల ప్రకారం అక్టోబర్ 2, ఆగస్టు 15, జనవరి 26న

మిగతా 2లో ▶



కంచరపాలెంలో..

ఎస్టీలో చేర్చకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవ సంఘం చైర్మన్, అధ్యక్షుడు అల్లిపల్లి యల్లాజి



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు ఎస్టీలో చేర్చకపోతే ఇప్పటి వరకు శాంతియుతంగా చేస్తున్న ఉద్యమం తీవ్రతరం అవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవ సంఘం ఛైర్మన్, అధ్యక్షుడు అల్లిపల్లి యల్లాజి హెచ్చరించారు. ఈ మేరకు ఎల్ఐసీ బిల్డింగ్ దరి వున్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నుండి జీవిఎంసీ వద్ద మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలేనిరహార దీక్ష 31 రోజు శిబిరానికి చేరుకున్నారు. ముందుగా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీను తక్షణమే అమలు చేయాలన్నారు. మత్స్యకారుల ఓట్లుతో గెలిచిన మంత్రు, ఎమ్మెల్యేలు తమగోడును ప్రభుత్వానికి వినిపించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకారుల దినోత్సవంలో బహిరంగా ఎస్టీలో చేర్చుతామని ప్రకటించి, వారం రోజులోనే మత్స్యకారుల్ని విస్మరించి బోయవాల్మీకిలను చేర్చడం దారుమన్నారు. తమ వర్గాన్ని విస్మరిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. మొదటి నుండి తెలుగుదేశం పార్టీ పక్షాన మత్స్యకారుల వున్నారని, అయితే అటువంటివి మత్స్యకారులను మోసం చేయడం తగదన్నారు. మత్స్యకార ఎస్టీ సాధన

మిగతా 2లో ▶

గణతంత్ర వేడుకలకు సీఎం గైర్హాజరు

ఏపీ చరిత్రలో తొలిసారి



విజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరుకాలేకపోయారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం గురువారం మధ్యాహ్నం బయలుదేరారు. వాతావరణం అనుకూలించకపోవడంతో అబుదాబీలో నిలిచిపోవాల్సి వచ్చిందని సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం 4గంటలకు ముఖ్యమంత్రి విజయవాడకు చేరుకుంటారని తెలుస్తోంది. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన గణతంత్ర వేడుకలకు తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ హాజరై గౌరవవందనం స్వీకరించారు. తెలంగాణలో జరిగిన రిపబ్లిక్‌డేలో పాల్గొన్న అనంతరం నరసింహన్ మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడలో జరిగిన జెండావందనానికి హాజరయ్యారు. గణతంత్ర

మిగతా 2లో ▶

వాల్తేర్ డివిజన్‌లో గణతంత్ర వేడుకలు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్: వాల్తేరు డివిజన్‌లో ఈస్టుకోస్టు రైల్వేసిబ్బంది 69వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఈస్టుకోస్టు

మిగతా 2లో ▶

2017లో తగ్గిన మరణ శిక్షలు

జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం తాజా నివేదిక వెల్లడి



దిల్లీ: ఉరిశిక్ష ఖరారైన ఖైదీలు 2017 చివరినాటికి మనదేశంలో 371 మంది ఉన్నట్లు తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. అంతకు ముందు ఏడాది చివర్లో ఈ సంఖ్య 399గా ఉందని తెలిపింది. 2016 తో పోలిస్తే 2017లో 27% తక్కువమందికి ఉరి ఖరారైనట్లు పేర్కొంది. 'భారత్‌లో మరణశిక్ష, వార్షిక గణాంకాలు' పేరుతో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఈ నివేదికను విడుదల చేసింది. 2017 చివరి నాటికి తెలంగాణలో ఆరుగురికి, ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరికి ఉరి ఖరారై ఉంది. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలో 67 మంది, ఉత్తర్ ప్రదేశ్‌లో 65 మంది ఉరిశిక్షపడ్డ ఖైదీలున్నారు. 2016తో పోలిస్తే 2017లో మహారాష్ట్రలో వీరి సంఖ్య 20 పెరిగింది. కర్ణాటకలో

మిగతా 2లో ▶

అండర్-19 ప్రపంచకప్ సెమీఫైనల్లో టీమిండియా



క్వీన్స్‌టౌన్: ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. టోర్నీలో భాగంగా క్వార్టర్ ఫైనల్లో భారత్.. బంగ్లాదేశ్‌ను ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ పృథ్వీ షా(40), శుభ్నమ్ గిల్(86), అభిషేక్ శర్మ(50) బ్యాటింగ్‌లో రాణించడంలో భారత జట్టు గౌరవ ప్రదమైన స్కోరు చేయగలిగింది. మిగతా ఆటగాళ్లు ఎవరూ ఆశించిన స్థాయిలో

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శనివారం 27-1-2018

2017లో తగ్గిన మరణ శిక్షలు

(మొదటి పేజీ తరువాయి)

27 నుంచి 12కు తగ్గింది. అసోం, ఢిల్లీ, గుజరాత్, ఒడిశా, తెలంగాణ, త్రిపురలో 2017లో ఒక్కరికీ మరణశిక్ష ఖరారు కాలేదు. గతేడాది అత్యధికంగా మహారాష్ట్రలో 23 మందికి మరణశిక్ష పడింది. ఆ తర్వాత స్థానాల్లో ఉత్తర్ ప్రదేశ్-19, తమిళనాడు-13, బిహార్-11, రాజస్థాన్-8 ఉన్నాయి. 2017లో అత్యధికంగా లైంగికహింస కేసుల్లో 43 మందికి మరణశిక్ష ఖరారైంది. 2016లో ఇలాంటి కేసుల్లో ఉరిశిక్ష పడినవారిసంఖ్య 23 మాత్రమే.

గణతంత్ర వేడుకలకు సీఎం గైర్హాజరు

(మొదటి పేజీ తరువాయి)

వేడుకల్లో భాగంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గవర్నర్ నరసింహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకాకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఒక సీఎం జాతీయ పండుగలో పాల్గొనకపోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మంత్రులతోపాటు సీఎం సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్‌లు వేడుకలో భాగం పంచుకున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఆలస్యంగా.. ఏపీలో ప్రధాన జెండా పండుగ నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అండర్-19 ప్రపంచకప్ సెమీఫైనల్లో టీమిండియా

(మొదటి పేజీ తరువాయి)

రాణించలేకపోయారు. ఐదుగురు ఆటగాళ్లు రెండంకెల స్కోరు కూడా చేయలేకపోవడం గమనార్హం. బంగ్లా బౌలర్లు క్వాజి ఒనిక్(3), నయీమ్ హాసన్(2), సైఫ్ హాసన్(2) ధాటికి భారత్ 49.2 పరుగులకు ఆలౌటై 265 పరుగులు చేసింది. 266 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ ఆది నుంచి తడబడింది. భారత్ బౌలర్లు నాగర్ కోటి(3), శివమ్ మావి(2), అభిషేక్ వర్మ(2) రాణించడంతో ఆ జట్టు 42.1 ఓవర్లలో 134 పరుగులకే చేతులెత్తేసింది. దీంతో భారత్ 131 పరుగుల తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ నెల 30న జరగనున్న సెమీఫైనల్-2లో భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాక్‌తో తలపడనుంది. ఆస్ట్రేలియా-అఫ్గానిస్థాన్ మధ్య ఈ నెల 29న సెమీఫైనల్-1 జరగనుంది.

ఎస్టీలో చేర్చకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సమితి ఆధ్వర్యంలో ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు, చాకెట్లు పంచిపెట్టి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం, కన్వీనర్ మూగి శ్రీరామమూర్తి, పీసీ అప్పారావు, మూగి సత్యనారాయణ, వైసీపీ నాయకురాలు గరికిన గౌరి, పేర్ల విజయచంద్ర, సోడిపిల్లి సోము, బదే గౌరి, గంటాపాపారావు, దాక్టర్ అప్పారావు, బాస్నం రమేష్, కన్నయ్య, వి. శ్రీనువాసురావు, మూగిరాముడు, లండా ప్రకాష్, చొక్కా చిన్నప్పారావు, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆశీస్సులతో... కదలడు..వదలడు

(మొదటి పేజీ తరువాయి)

వేయించినట్టు ఆరోపణలున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం నియమించిన సిట్‌కు కొంతమంది ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో టీడీపీకి చెందిన ఎమ్మెల్యే పాత్ర ఉన్నట్లు పేర్కొనడం కొసమెరుపు. దీనిపై సిట్ అధికారులు దర్యాప్తు జరిపి నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ఏకపక్షంగా పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, ఇనాం భూముల క్రమబద్ధీకరణ, ప్రభుత్వ, ఎపిఐఐసి భూముల కబ్జాలకు ప్రోత్సాహం అందివ్వడం వంటి అనేక ఆరోపణలున్నప్పటికి వేణుగోపాల్‌కు అదనపు బాధ్యతలు పేరుతో గాజువాక తహశీల్దార్ బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. ఎపిఐఐసి ఐలా కమిషనర్‌గా ఉన్న వేణుగోపాల్‌కు గాజువాక తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలు అరుదైలందు పైబడి కలెక్టర్ అప్పగించడంతో గాజువాక రెవెన్యూ కార్యాలయం ఆటోనగర్‌లోని ఐలాకు తరలివెళ్లిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ రికార్డులు సిబ్బంది సంతకాల కోసం ఐలా కార్యాలయానికి తిప్పుతున్నారు. వెంటనే పూర్తి స్థాయి తహశీల్దార్‌ను నియమించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

రూ.30కోట్ల ఎపిఐఐసి భూమి హాంఫట్!

కబ్జాదారుల కోరల నుంచి కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ భూమిని అప్పటి అధికారులు పరిరక్షించారు. ఐలా కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి వేణుగోపాల్ ఎపిఐఐసి భూముల కబ్జాకు పక్కా స్కెచ్ రూపొందించి రాజకీయనాయకులతో చేతులు కలిపి షెడ్లు వేయించినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దువ్వాడ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో దువ్వాడ సర్వేనెంబర్ 136లో ఎపిఐఐసికి 3ఎకరాల 81సెంట్ల భూమి ఉంది. ఈ భూమి విశాఖస్టీలుప్లాంట్ నుంచి చిన్నతరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం ఎపిఐఐసికి ఆర్‌సినెంబర్ 314/90తో స్టీలుప్లాంట్ భూఆధిగ్రహణ ప్రత్యేకాధికారి ఎపిఐఐసికి కేటాయించారు. 136/1నుంచి 6లో 2.44ఎకరాలు, 136/10నుంచి 13వరకూ 1.37ఎకరాలు భూమి కేటాయించారు. ఈ భూమిని ఉక్కు అనుబంధ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించేవారికి ఎపిఐఐసి ద్వారా కేటాయించాల్సి ఉంది. అయితే ఈ భూమి రెసిడెన్షిల్ జోన్‌లో ఉందన్న కారణంగా కేటాయింపులు జరపలేదు. దీన్ని ఆసరాగా చేసుకొన్న కొంతమంది కబ్జాదారులు ఏదాది క్రితం షెడ్లు వేసి కబ్జాకు యత్నించారు. దీన్ని ఎపిఐఐసి అధికారులు అడ్డుకోవడంతో పాటు నిర్మించిన షెడ్లను కూల్చివేశారు. ఆ సమయంలోనే వేణుగోపాల్ ఐలా కమిషనర్‌గా డిప్యూటేషన్‌పై వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. తనకు కమిషనర్ పదవిని కట్టబెట్టిన రాజకీయనాయకునికి ప్రసాదంగా ఎపిఐఐసి భూముల కట్టబెట్టేందుకు పక్కాస్కెచ్ రూపొందించారు. ఈ స్కెచ్ ప్రకారం వరలక్ష్మి హౌసింగ్‌బిల్డింగ్ సొసైటీ పేరుతో సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి ఎపిఐఐసి భూముల్లో షెడ్లు వేసేందుకు తెరతీశారు. అధికారులెవ్వరూ తమ జోలికి రాకుండా ఉండేందుకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆశీస్సులతో అంటూ షెడ్లతో పాటు పక్కాభవనాలు నిర్మించేస్తున్నారు. దీనిపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ఐలా కమిషనర్ పట్టించుకోకపోవడం గమనార్హం. జోనల్ మేనేజర్ యతిరాజులు కబ్జా నిర్మాణాలను కూల్చివేసేందుకు పోలీసు ప్రొటెక్షన్‌ను కోరుతూ లేఖరాసారు. నిర్మాణాలు కూల్చివేసేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ ఐలా కమిషనర్‌గా చక్రం తిప్పి రాజకీయ ఒత్తిడి తెచ్చి కబ్జా కోరులకు కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకోసం ఐలా కమిషనర్‌గా వేణుగోపాల్ రెండున్నర దశాబ్దాల క్రితం ఎపిఐఐసి భూమి అని తెలీక కొనుగోలు చేసి మోసపోయామని కొంతమంది లబ్ధిదారులు వరలక్ష్మి హౌసింగ్ సొసైటీ పేరుతో గాజువాక ఎమ్మెల్యేకు లేఖ రాయడం, ఆ లేఖ ఆధారంగా ఎమ్మెల్యే ఎపిఐఐసి అధికారులకు సిఫార్స్ చేయడంతో కూల్చివేత నిలిచిపోయిందంటున్నారు. కోట్లాది రూపాయలు ఎపిఐఐసికి తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం తెస్తున్న వ్యక్తిని ప్రభుత్వ, జిల్లా అధికారులు ఎలా ఉపేక్షిస్తారన్నది మిలియన్ దాలర్ల ప్రశ్నగా మిగిలి పోతుంది. అలాగే ఉక్కు అనుబంధ చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం కేటాయించిన భూమిని కబ్జాదారులకు అప్పగిస్తే ఉక్కు ప్రయోజనం ఎలా నెరవేరుతుంది. చిన్న తరహా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాన్ని కబ్జాదారులకు తాకట్టు పెట్టిన ఎపిఐఐసి అధికారాన్ని కోర్టుల్లో ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమారా లేక, ఐలా కమిషనర్ టి వేణుగోపాల్, లేదా ఎపిఐఐసి అధికారులా తేలాల్సి ఉంది. ఇకనైనా టి వేణుగోపాల్ సేవలకు గుడ్‌బై చెప్పి సిసిఎల్ఎకు సాగనంపాలని పలువురు కోరుతున్నారు. లేకుంటే కోర్టు మెట్లెక్కడం తప్పదంటున్నారు.

మందే మాతరం

(మొదటి పేజీ తరువాయి)

మద్యం విక్రయించడం, వినియోగించడం నిషేధం. అలాగే లేబర్ హాలిడే కావడం వలన మాంసం దుకాణాలను కూడా తెరవకూడదు.అయితే ఈ నిబంధన ఎప్పటికప్పుడే ఆయా సందర్భం వచ్చేసరికి మరుగున పడిపోతోంది. మహనీయుల కంటే మాఫియాగాళ్లకే నేటి సమాజంలో శక్తి ఎక్కువగా ఉన్న తరుణంలో నగరంలో మద్యం ఏరులైపారింది. ప్రధాన రహదారుల పక్కన ఉన్న బార్లు, బ్రాందీ షాపులు మూసి వేసినట్టుగా కనిపించినా వాటికి సంబంధించిన గొలుసు దుకాణాల్లో మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగాయి. ఒక్కో బ్రాందీ షాపుకు నాలుగైదు గొలుసు దుకాణాలు ఉన్న నేపథ్యంలో నిషేధాజ్ఞల ప్రభావం ఎక్కడా కనడపలేదు. కొన్ని మారుమూల ప్రాంతాల్లో అయితే మద్యం షాపుల తలుపులు సగం తెరిచి మరీ మద్యం అమ్మకాలు జరిపారు. ఈ తరహా విక్రయాలు జరుగుతాయని పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు తెలియనిది ఏమీ కాదు. ప్రతి ఏటా నిషేధించిన రోజునే ఎక్కువ అమ్మకాలు దొడ్డి దారిన జరుగుతాయని వారికీ తెలుసు.అయినాకూడా దానిని నిరోధించే దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎలాగూ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే కారణంతో వ్యాపారులు ఇష్టానుసారం మద్యం అమ్మకాలు జరిపారు. ఇకపోతే కాస్త నిఘా ఉంటుందనుకునే ప్రాంతాల్లో గొలుసు దుకాణాలకు పిల్లలు పుట్టుకొచ్చాయి. గొలుసు దుకాణం ఉన్న చోట విక్రయించకుండా, సరుకును సమీపంలోని ఏదో ఒక ఇంట్లో ఉంచి అమ్మకాలు జరిపారు. దుకాణం వద్ద నిల్చున్న వ్యక్తికి రహస్యంగా డబ్బులు ఇస్తే, అంతకు మించిన గోప్యంగా ఆ వ్యక్తి సరుకు తీసుకొచ్చి ఇచ్చేవాడు. ఇలా కనీస నిఘా, కట్టడి లేని తరుణంలో మద్యం ఏరులైపారింది.ఇకపోతే లేబర్ హాలిడే అమలు తీరుపై కార్మిక శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో మాసం దుకాణాలు కూడా మామూలుగానే తెరచుకున్నాయి.దాంతో మందుబాబులకు విందులోకి ఇబ్బంది లేకుండా పోయింది. హొటళ్లు, రెస్టారెంట్లు ఇలా ఎక్కడ పెడితే అక్కడ మాసం విక్రయాలు జరిగాయి.

ఒక పక్క చిన్నారులు, స్త్రీలు,అధికారులు దేశభక్తిలో మునిగి తేలుతుంటే , మరో పక్క మందుబాబులు మద్యం మత్తులో, మాసం రుచులతో ఆనందడోలికల్లో తేలిపోయారు. ఏదేమైనా ఈ పరిస్థితి పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వాల్తేర్ డివిజన్‌లో గణతంత్ర వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ అధికారి సాకీర్ హుస్సేన్ జాతీయజెండా ఎగురవేసి గౌరవవందనం స్వీకరించారు.అనంతరం వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ స్పోర్ట్స్ అధికారి విష్ణుమూర్తి,సీనియర్ అడ్వయిజర్ నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు గౌరీశంకర్,యుగంధర్,మౌళేశ్వరరావు,దామోదరన్ పాల్గొన్నారు.



శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ఆధ్వర్యంలో కేజీహెచ్ దగ్గర వీధి విక్రయదారుల సంఘంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో నెహ్రూ యువ కేంద్రం విశాఖ జిల్లా సమన్వయ అధికారిణి చందన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత కె.రవికుమార్, ఎం.రాంప్రసాద్, సీహెచ్.రాజబాబు, సత్తిబాబు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు. - విశాఖపట్నం, న్యూస్‌లీడర్

THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE VISAKHAPATNAM
I.A 2438/2016 IN AS/2018
Between :
KommajyosulaPadmanabhaSastry... Petitioner
And
KommajyosulaSuryanarayanaMurthy .. Respondents

NOTICE

To
R1) Kommajyosula Suryanarayana Murthy, S/o Late Purushotham, Hindu aged about 53 Years, Govt. Employee, Residing at D No 49-51-8 Santhipuram, N.G.G.O'S Colony, Akkayyapalem Post, Visakhapatnam-16

Please take notice that the above Named Petitioner has instituted the above I.A. against you and the same stands posted to **30-1-2018** at **10.30** am. For your Appearance on that day you are Personally or Through Advocate Attend before the Honourable Court at **10.30** AM. Failing which the Matter will be heard and determined in your absence Exparte as Per Law.

S. NARAYANA
I.V.MADHUSUDHNARAO
Advocates,Visakhapatnam.
Ph : 98480 79684, 95059 84590

యాదవులు ఆర్థికంగా , విద్యాపరంగా ఎదగాలి

సింహాచలం, న్యూస్‌లీడర్

జ్ఞానాపురం యాదవ సంక్షేమ సంఘం వార్షిక వనభోజన మహోత్సవం స్థానిక సింహాచలం శ్రీనివాస గార్డెన్లతోటలో జరిగింది . ఈ సందర్భంగా సంగం అధ్యక్షుడు కదుపుకోట్ల లియోజిరావు మాట్లడుతూ, గత 30 సంవత్సరాలుగా జ్ఞానాపురం ప్రాంతానికి చెందిన యాధావులంతా, జనవరి 26న గణతంత్ర దినోత్సవం నాడు, సింహాచలంలో వనభోజనం కార్యక్రమం ఎర్పాటు చేసుకుని అందరూ కలిసికట్టుగా వివిధ ఆటపాటలు, ఇంటర కార్యక్రమాలతో రోజంతా గడుపుతామని అన్నారు . ఎటువంటి లాభాపేక్ష , రాజకీయదుర్దేశుం లేక, కేవలం సంక్షేమ సంగం , శ్రేయస్సుకు పాటుపడి, యాదవ పిల్లలకు,స్కాలర్ షిప్ప అందిస్తూవుంటామని తెలిపారు . కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు ఉప్పుల వేశంగిరాజు, ఇతి రవి, కార్యదర్శి పి సునీల్కుమార్ , కోశాధికారి దాలిబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా భవానీ విద్యానికేతన్‌లో గణతంత్ర వేడుకలు

అచ్చుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ భవానీ విద్యానికేతన్ పాఠశాల లో 69వ గణతంత్ర దినోత్సవం వేడుకలు గణంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని జాతీయ జండా ను విశ్రాంతి ఉపాధ్యాయుడు కొప్పిశెట్టి సూర్యనారాయణ ఎగురవేసారు... పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ సమగ్రతను జాతి సమగ్రత దేశభక్తినీ చిన్నప్పటినుండి ప్రతి విద్యార్థి కలిగి ఉండాలని అవసరమైతే దేశం కొరకు ప్రాణ త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని మరియు ప్రపంచ దేశలు తొ ప్రతి విద్యార్థి పోటీపడి అబ్దుల్ కలాం నెహ్రూ అంబేద్కర్ స్వామి వివేకనంద లాగా భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్



శ్రీనివాస్ రాంకుమార్, సన్యాసి నాయుడు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
శనివారం 27-1-2018

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె వాయిదా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమ స్యలు పరిష్కరిస్తామని రాత పూర్వక హామీ కోసం ఈ నెల 27నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మె ఫిబ్రవరి 20వ తేదీకి వాయిదా వేసినట్లు జేఏసీ చైర్మన్ ఎస్ఎస్ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల పనికి తగ్గ వేతనం, ఉద్యోగ భద్రత, థర్డ్ పార్టీ విధానం రద్దు, దశల వారిగా కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయడం, ప్రమాదవశాత్తు మరణించి వారికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు.

భారతీయం.. రమణీయం

ఘన గణతంత్రం

దేశభక్తి ఉప్పొంగింది. మువ్వన్నెల జెండా మెరిసి మురిసింది. పోలీస్ పరేడ్ మైదానం కవాతు చేసింది. మువ్వన్నెల పతాకానికి సెల్యూట్ చేసింది. విన్యాసాలు అదుర్స్ అనిపించాయి. నగరం జెండా వందనం చేసింది. విద్యార్థి లోకం జైహింద్ చెప్పింది. భారత గణతంత్ర దినోత్సవం శుక్రవారం నగరంలో వేడుకగా నిర్వహించారు. పలు కార్యాలయాల్లో, పాఠశాలలు, విద్యా సంస్థలు, వాడవాడల్లో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. ముఖ్య అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. త్రివర్ణ పతాకాలతో యువత, చిన్నారులు వీధుల్లో ఊరేగారు.



69వ గణతంత్ర దినోత్సవాన్ని పోలీస్ బేరక్స్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ రంగాల్లో అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. అందరి సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం నగర పోలీసు కమిషనర్ టి.యోగానంద్ తో కలిసి కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఒక్కొక్కరిని వారు కూర్చున్న స్థలానికి వెళ్ళి గౌరవంగా పలకరించారు. ఈ కార్యక్రమంలోఎంపీ కంభంపాటి హరిబాబు,ఎంఎల్ఏలు వాసుపల్లి గణేష్‌కుమార్,పంచకర్ల రమేష్‌బాబు,జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ అర్ రమేష్,బీసీ కార్పొరేషన్ ఈడీ గీతాదేవి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మహాలక్ష్మి,డిఆర్వో చంద్రశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ ఏడీసీపీ ప్రభాకర్,డిఆర్డిఏ పీడీ సత్యసాయిశ్రీనివాస్,డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, వివిదశాఖల జిల్లా అధికారులు, వివిదహొదాల పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు,విద్యార్థులు,పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల్లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పెన్‌స్కూల్ దాబాగార్డెన్స్ విద్యార్థులు చేసిన సబ్‌సే హంగ్ హిందుస్థానీ పాటకి నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మదురవాడ పాఠశాల విద్యార్థుల నృత్యప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. ఎస్సీ కార్పొరేషన్ మంజూరు చేసిన ఇన్నోవా, ఆటోవాహనాలను,రైతుమిత్రులకు సబ్సీడీపై పంపిణీ చేసిన ట్రాక్టర్లను ప్రదర్శనకు వుంచారు.జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పదర్శనలో వుంచిన ట్రాక్టర్ నడుపుతూ అందర్నీ ఆకర్షించారు. వివిదశాఖల శకటాలు ప్రదర్శనలో వుంచినప్పటికీ డిఆర్డిఏశాఖ వెలుగుపథకం పేరుతో ప్రదర్శనకు వుంచిన శకటం ఉత్తమశకటంగా గుర్తింపబడింది.

ఏపీఈపీడీసీఎల్‌లో...



తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఎండీ హెచ్.వై.దొర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రవేశపెట్టిన నూతన పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, డైరెక్టర్లు టొడ్డు శేషుకుమార్, టీవీఎస్ చంద్రశేఖరరావు, చీఫ్ విజిలెన్స్ అధికారి ఎం. శ్రీనివాసరావు, సీజీఆర్ఎఫ్ చైర్మన్ డి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రాయూనివర్సిటీలో..



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలలో సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తూ ముందుకు సాగాలన్నారు. మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛను మనం అనుభవిస్తున్నామని, ఈ సందర్భంగా స్వాతంత్ర్య యోధుల త్యాగాలను గుర్తుచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, అధికారులు, ప్రిన్సిపాల్స్, డీన్స్, విద్యార్థులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా ఏయూలోని మహాత్మగాంధీ, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి అంజలి ఘటించారు.

భాష్యం పాఠశాలలో..



నగరంలోని భాష్యం పాఠశాలలో గణతంత్ర దినత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపల్ పతాకావిష్కరణచేశారు.

టీజేపీ అధ్వర్యంలో..



భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సంబరాలలో పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు నాగేంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరి బాబు , ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ పీవీ మాధవ్,

ఈ సందర్భంగా ఎంపీ హరి బాబు మాట్లాడుతూ భారత దేశం రాజ్యాంగం రచించి ఈరోజుకి 69 సంవత్సరాలు గడిచింది అని అలాగే దేశంలో మౌలిక వసతుల అభివృద్ధి గణనీయంగా పెరిగింది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి , రాజకుమారి , రత్న కుమారి, నరేంద్ర ప్రకాష్ , బుద్ధా లక్ష్మి నారాయణ , సుబ్బరామి రెడ్డి , నారాయణ రావు , రాష్ట్ర మాజీ అధ్యక్షులు చలపతి రావు, ప్రధాన కార్యదర్శి రవీంద్ర రెడ్డి , అప్పల కొండా యాదవ్ , వైస్ ప్రెసిడెంట్ దుర్గ రాజు , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య మహిళా కాలేజిలో...



చైతన్య డిగ్రీ & పీజీ కాలేజిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి. విజయలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. చంద్రమహాలక్ష్మి, డీఎస్ ఎం.ఎల్. నరసింహం, పీజీ డైరెక్టర్ పి.కృష్ణకుమారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...



నగరకాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు బెహరా భాస్కరరావు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పేడాడ రమాకుమారి, గవర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీలో...



జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్యాంకు చైర్మన్ సుకుమార వర్మ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సత్యసాయి విద్యా విహార్‌లో...



భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శ్రీ సత్య సాయి విద్య విహార్ స్కూలు లో అత్యంత వేడుకగా స్వాతంత్ర్య స్ఫూర్తితో , దేశ భక్తితో జరిగాయి.ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత నౌకాదళ విశ్రాంత కామోడోర్ పి ఏ రామన్ భారత జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో స్కూలు కన్వీనర్ మరియు శ్రీ సత్య సాయి సేవ సంస్థల ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు ఎస్ జి చలం, స్కూలు ప్రిన్సిపాల్ శ్రీమతి అయ్యగారి కౌసల్య, అనేక మంది, స్కూలు విద్యార్థులు, స్కూలు సిబ్బంది, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

జీవీఎంసీలో....




విశాఖ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగానిర్వహించారు. జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్ జెండాను ఎగురవేసిన అనంతరం సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల సేవలను కొనియాడారు. కార్యాలయం ఎదురుగా గల గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జీవీఎంసీ కొత్తగా ప్రారంభించిన వాహనాలను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

పాపా హొంలో...



నగరంలోని పోలీసు రిజర్వు బ్యారెక్స్ ఆవరణలో గల పాపా హొంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగాజరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ కె.ఫకీరప్ప జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో పాపా హొం అధ్యక్షులు కె. సత్యనారాయణ, కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు డి. సూర్య ప్రకాశరావు,కోశాధికారి వెంకటరత్నం, వి.సూర్యనారాయణ, వి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోర్టులో...



విశాఖ పోర్టులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోర్టు డిప్యూటీ చైర్మన్ పి.ఎల్.హరనాథ్ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ అధికారి పీవీ సత్యశ్రీనివాస్, పోర్టు ఉద్యోగులు, స్కూల విద్యార్థులు పాల్గొన్నారు.

సమిష్టి సొసైటీ ఆధ్వర్యంలో...



సమిష్టి స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జీవీఎంసీ యూసీడీ ఏపీడీ నాగమణి పతాకావిష్కరణచేశారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సీడీఓ రాము,సొసైటీ ప్రతినిధులు మోదు గణేశ్వరరావు, మేడిశెట్టి రమణ, సిమ్మా ఎరుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి దేవస్థానంలో..

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎస్.జె.మాధవి జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన డబ్ల్యు భాస్కరరావు, ధర్మకర్త సి.దుర్గా ప్రసాద్, సహాయక కార్య నిర్వహణాధికారి రామ బాబు, పి.రామారావు, ఎస్. సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.



టీఎస్సార్ క్యాంపు కార్యాలయంలో...

రాజ్యసభ సభ్యులు టి. సుబ్బిరామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీఎస్సార్ సేవా పీఠం ప్రధాన పాలనాధికారి వరదారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్సార్ సేవా పీఠం ప్రతినిధులు ఎస్. పద్మనాభన్, వి.ఎస్.రావు, పురుషోత్తమరావు,ఎస్.ప్రభాకరవర్మ, సీహెచ్. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కంటెయినర్‌లో...




విశాఖ కంటెయినర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆపరేటింగ్ అధికారి సుశీల్ ముల్ఛందాని జెండాను ఎగరవేశారు.

వివేకానంద సేవా సంస్థ ఆధ్వర్యంలో...



శ్రీ స్వామి వివేకానంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది అర్.శ్యాం కుమార్, సంస్థ ప్రతినిధులు సనపల రవీంద్ర, డీఎస్ అగర్వాల్, చింతపల్లి పోతురాజు, పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

వైజాగపటం క్లబ్ ఆధ్వర్యంలో..



వైజాగ పటం క్లబ్ అధ్వర్యంలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఉడాలో...



ఉడా ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉడా వీసీ బసంత్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు.

హొంగార్డుల పరేడ్...



భారత గణతంత్ర దినో త్సవాన్ని పురస్కరించుకుని హొంగార్డులు ప్రత్యేకంగా పరేడ్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు గౌరవ వందనం సమర్పించారు.

మధురవాడలో....



మధురవాడ పరిధిలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. జీవీఎంసీ జోన్ -1 కార్యాలయం, ఆయుష్ ప్రాంతీయ కార్యాలయం తదతర చోట్ల సంబంధిత కార్యాలయ అధికారులు జెండాను ఆవిష్కరించారు. అలాగే చంద్రంపాలెం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఎం.రాజు పతాకావిష్కరణచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పిళ్లా కృష్ణ, మాజీ చైర్మన్ నాగోతి ప్రకాష్, ఉపాధ్యాయిని జయప్రద తదితరులు పాల్గొన్నారు.

యూత్ హాస్టల్ అధ్వర్యంలో....



నెహ్రూ యువకేంద్రం, యూత్ హాస్టల్స్ అథారిటీ అధ్వర్యంలో జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకలకు నెహ్రూ యువకేంద్రం ఉమ్మడి రాష్ట్రాల జోన్ కో ఆర్డినేటర్ పెంట్యాల వైద్యనాథరావు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ సమన్వయ అధికారి చందన, జాతీయ అవార్డు గ్రహీత ఆర్. రవికుమార్. ఎ.రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీఓ సంఘం అధ్వర్యంలో..



ఏపీ ఎన్జీఓ సంఘ భవనంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఆఎపి ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు కె ఈశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ రవికుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ రవి శంకర్ , సిటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు , సిటీ సెక్రటరీ వివివి ఆర్ వి సత్యనారాయణ , జిల్లా, సిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

వీజేఎఫ్ అధ్వర్యంలో...



వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశానికి మహనీయులు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ కార్యదర్శి ఎస్. దుర్గారావు, కార్యవర్గ సభ్యులు ఈశ్వరరావు, దుర్గారావు, గిరిబాబు, గయాజ్,డేవిడ్, చింతా ప్రభాకరరావు, విజయసింహ, కిల్లి ప్రకాశరావు, పీటీబ భాస్కర్, ఎస్.సన్యాసిరావు, కామన్న, కె.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కారాగారంలో..

నేర ప్రవృత్తిని విడనాడితే దేశానికి మంచి ఖ్యాతి వస్తుందని విశాఖ కేంద్రకారాగారం సూపరింటెండెంట్ రాహుల్ అన్నారు. శుక్రవారం ఆయన కారాగారం లో పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన ఖైదీలను ఉద్దేశించి ప్రసంగించారు. శిక్షలో వున్న ఖైదీలు మంచి ప్రవర్తనను అలవరుచుకోవాలని కోరారు. సంజయ్ గాంధీ కాలనీలో స్మార్ట్ కిడ్స్ విద్యాసంస్థ వ్యవస్థాపకులు కిషోర్ బాబు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకులు ఘనంగా రిగియి.ఆరిలోవ భారతీ విద్యానికేతన్ డైరెక్టర్ ఎం.వి.రావు , ప్రకాష్ విద్యాసంస్థల అధినేత మురళి , ప్రియదర్శిని కాన్వెంట్ ప్రిన్సిపాల్ అప్పలనరసయ్య వారి విద్యాసంస్థల్లో తీయ పతాకాలు ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు.

విజ్ఞాన్‌స్కూల్‌లో..



తిమ్మాపురం విజ్ఞాన్ విద్యాలయంలో 69వగణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ పప్పు అరుణ జెండా ఎగురవేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత, డిజిటల్ చెల్లింపుల్లో విశాఖ నెంబర్‌వన్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వాల్తేర్ డివిజన్ రైల్వే అధ్వర్యంలో శుక్రవారం న్యూకాలనీ రైల్వేగ్రౌండ్‌లో 69వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డీఆర్ఎం ముకుల్ శరన్ మాథూర్ హాజరై త్రివర్ణపతాకాన్ని ఎగురువేశారు. ముందుగా ఆర్పీఎఫ్, ఎన్సీసీ, పోలీసు దళాలు పెరైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఆర్ఎం రైల్వే సాధించిన ప్రగతిని వివరించారు. మావోయిస్టుల అరుకు ప్రాంతంలో కెకె లైన్‌ను 58రోజుల్లో పూర్తి చేశామన్నారు. సరుకు రవాణా 4 శాతం, ప్రయాణికుల రవాణాలో 2 శాతం వృద్ధి చెందామన్నారు. తొమ్మిది నెలల్లో రైల్వే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపటిందని వెల్లడించారు. ఆపరేటింగ్ నిష్పత్తి 4 శాతం పెరిగిందన్నారు. 14 రైల్వే స్టేషన్‌లలో వైఫై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లోకో సెడ్‌కు ఐఎస్ఓ 9000, 14000, 18001 సర్టిఫికేట్ లభించిందన్నారు. 410 ప్రత్యేక రైళ్ళు నడిపిందన్నారు. 975 బయో టాలెట్ నిర్మాణం, ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేశామన్నారు. డిజిటల్ పేమెంట్, స్వచ్ఛతలో నెంబర్ ఒన్ స్థానంలో వుందని చెప్పారు. 72 లక్షలు సీఆర్ఎస్ ఫండ్స్ లభించాయని ఈ మేరకు హెచ్‌పీసీఎల్‌కు కృతజ్ఞతలు తెలియ జేశారు. అలాగే అడ్వర్‌టైజ్ మెంట్‌లో 4 కోట్ల రూపాయలు రెవె న్యూ వచ్చింద న్నారు. స్పోర్ట్‌లో కూడా ముందున్నా మని, ఇటీవల జాతీయ బాక్సింగ్ చాంపి యన్ షిప్ నిర్వహించి ఓరల్ కప్ కూడా మనమే సాధించడం ఆనందాయక మన్నారు. ముందుగా అధికారులు, సిబ్బంది తదితరులు జాతీ యపతాకానికి గౌరవవందనం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీసీఎం సునీల్ కుమార్, సీనియర్ డీసీ ఎస్సీ ఇబ్రహీం షరీఫ్, సీనియర్ డీపీఓ షకీల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు మాఘమాసం శుక్లపక్షం

శు. దశమి ప 11:16 వరకు
రోహిణి రా. 3:58 వరకు
వర్జ్యం రా.8:35 నుండి 10:03 వరకు
దు.ము: ఉ.6-31 నుండి 8-00 వరకు
రా.కా: ప. 09-16 నుండి 10-47 వరకు

హక్కుల సంరక్షణ లక్ష్యంగా


వైవిధ్యాల మధ్య వైరుధ్యం లేని మానవ జీవన ప్రశాంత ప్రగతి ప్రస్థానం భారతీయుల సనాతన - శాశ్వత - సంస్కారం! ఈ సమన్వయ సంస్కారాన్ని ప్రపంచంలోని వివిధ దేశాలవారు అలవరచుకోవాలన్నది మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్విట్జర్లాండ్ లోని 'దావోస్' ప్రాంగణంలో జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక సమాఖ్య మహా సమ్మేళన ప్రారంభ సమావేశంలో చేసిన ప్రసంగంలోని ఇతివృత్తం! ఆర్థిక ప్రగతితోపాటు, ఐహిక ఆరోగ్యాన్ని, శారీరక మానసిక ఆరోగ్యంతోపాటు జీవన సమగ్రతను పొంద దలిచేవారు భారతీయ జీవనాన్ని అధ్యయనం చేయాలన్నది తన 'చారిత్రక' ప్రసంగంలో మానవాళికి నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు. మానవాళి సముత్కర్ష అభ్యుదయం సనాతన ప్రశాంతి భారతదేశపు లక్ష్యమన్నది మోదీ చేసిన చారిత్రక పునరుద్ఘాటన! ఆర్థిక ప్రగతి, సృష్టిగత సమగ్ర వికాస ప్రక్రియ నుండి విభిన్నమైనది కాదని, ప్రత్యేకమైనది కాదని, సమగ్ర వికాస ప్రక్రియలో ఆర్థిక అభ్యుదయం ఒక అవిభాజ్య అంశమని భారతీయ ఋషులు, కవులు, మేధావులు, పాలకులు, సంపన్నులు, సామాన్యులు అనాదిగా ధ్వనింప చేసిన జీవన వాస్తవానికి 'దావోస్' సమ్మేళన ప్రారంభ సభలో మోదీ చేసిన ప్రసంగ ప్రతిధ్వని.. ప్రపంచ ప్రజల ఈ సమగ్ర వికాసానికి అడ్డు తగులుతున్న మూడు ప్రధానమైన ప్రమాదాలను నరేంద్రమోదీ ఈ 'ప్రపంచ ఆర్థిక సమాఖ్య' - వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ - డబ్ల్యు.ఇ.ఎఫ్ - సభలో మన ప్రధాని వివరించడం సంపన్న దేశాల విధానాలకు పరోక్ష అభిశంసన! పర్యావరణంలో ప్రమాదకరమైన పరివర్తన, అంతర్జాతీయ బీభత్సకాండ, స్వయం కేంద్రీకృత - ఆత్మకేంద్రిత - విధానాలు మోదీ ప్రస్తావించిన మూడు ప్రమాదాలు! మొదటి రెండు ప్రమాదాలను గురించి జరుగుతున్న ప్రచారం మూడవ ప్రమాదం గురించి జరగడం లేదు. కానీ ఇదికూడ ప్రపంచ సమష్టి హితానికి మొదటి రెండు ప్రమాదాలంత తీవ్రస్థాయిలోనే నష్టం కలిగిస్తోందన్నది ప్రతినిధులకు మోదీ గలిగించగలిగిన ధ్యాస! ఒకవైపున 'ప్రపంచీకరణ'-పేరుతో ఒకే అంతర్జాతీయ సమాజం అవతరిస్తోందన్న నేపథ్యంలో అనేక దేశాలు ఈ స్ఫూర్తికి భిన్నంగా 'సంకుచిత - ప్రొటెక్షనిస్ట్ - ఆర్థిక విధానాలను అవలంబిస్తున్నాయని, 'స్వయం కేంద్రిత' - సెల్ఫ్‌సెంట్రిక్ - ఆర్థిక ప్రయోజన సాధన కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్న మోదీ అమెరికా, ఐరోపా, చైనావంటి సంపన్న దేశాలను పరోక్షంగా అభిశంసించాడు! ఈ సంపన్న దేశాలు 'ప్రొటెక్షనిస్ట్' 'సెల్ఫ్‌సెంట్రిక్' విధానాలను కొనసాగిస్తుండడం ప్రపంచీకరణ స్ఫూర్తిని నీరుకారుస్తోంది! ఈ మూడు ప్రమాదాల నుంచి ప్రపంచాన్ని కాపాడడానికి మోదీ 'ప్రతీకలు'గా చూపించిన మూడు పరిష్కారాలు భారత్, భారతీయత, భారతీయ సంస్కారం...ప్రకృతిగతమైన సమన్వయానికి విభిన్నమైన వైరుధ్యం ఏర్పడినందువల్లనే ప్రపంచం ఛిన్నాభిన్నంగా మారి ఉందన్నది మోదీ చెప్పిన మాట.. "ఛిన్నాభిన్న సమాజానికి సర్వ భాగస్వామ్య భవిష్యత్తును సాధించడం లక్ష్యం"గా దావోస్‌లో ఈ 'సమాఖ్య' సమ్మేళనం జరుగుతోంది. ఈ లక్ష్య సాధనకు పై మూడు ప్రమాదాలు కల్పించిన వైరుధ్యం అవరోధంగా మారింది. కానీ భారతదేశం ఇప్పుడు మాత్రమేకాక అతి ప్రాచీన కాలం నుంచి కూడా ఛిన్నాభిన్నం చేయడానికి - తోడ్‌నేకాకామ్ - కాక, సమన్వయాన్ని పెంచడానికి - జోడ్‌నేకాకామ్ - స్వభావంగా సంతరించుకొని ఉందని మోదీ వివరించాడు. 'వాణిజ్య ప్రపంచీకరణ' - గ్లోబలైజేషన్ - కేవలం ఆర్థిక వ్యవహారాలకు పరిమితంగా మారి మిగిలిన జీవన రంగాల నుంచి మానవాళిని విడగొడుతున్న నేపథ్యంలో మోదీ సర్వ సమగ్రమైన 'వసుంధరా పరివార' భావాన్ని 'దావోస్'లో పునరావిష్కరించగలిగాడు. ఇది "వసుధైక కుటుంబకమ్.." పుడమి ఒక పల్లెమాత్రమేకాదు "ప్రపంచ ప్రజలందరూ ఒకే ఇంటివారు.." అన్న భారత జాతీయ సంస్కారం. సనాతన భారతీయ లక్ష్యం ఆర్థిక భౌతిక సమష్టి ప్రగతికి మాత్రమేకాక విశ్వమానవ సాంస్కృతిక ఆధ్యాత్మిక సుగతికి కూడ ప్రతీకలు..ఈ సాంస్కృతిక ఆధ్యాత్మిక సుగతి ప్రకృతితో మానవుడు సహజంగా తాదాత్మ్యం - తాల్‌మేల్ - చెంది ఉండడం. "మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః" అన్న వేద వాక్యాన్ని ఉటంకించడం ద్వారా నరేంద్రమోదీ ఈ సనాతన సత్యాన్ని పునరావిష్కరించాడు. "మీ తల్లి నేను ఆమె పుత్రుడను" అన్న సత్యం జీవన ప్రవృత్తిగా మారిన మానవులు భూమిని కాలుష్యంతో గాయపరచరు. నీరు నిప్పు గాలి ఆకాశం భూమి - ఈ పంచభూతాలతో కూడిన ప్రకృతిలో పాంచభౌతికమైన మానవుడు భాగం.. ఇదీ భారతీయులకు ప్రకృతితో కల 'ఏకాత్మత', సృష్టితోకల 'తాదాత్మ్యము'. అందువల్లనే భారతీయ జీవన విధానం ప్రకృతిని పరిరక్షించింది. ప్రకృతిలోని వనరులను 'అవసరం' - నీడ్ - మేరకు ఉపయోగం ఈ పరిరక్షణ అని, 'అత్యాశ - గ్రీడ్ -తో కొల్లగొట్టడం వినాశహేతువని మహాత్మాగాంధీ వరకుగల భారతీయులు సంభావించిన తీరును మోదీ వివరించడం ప్రతినిధులను ప్రభావితం చేయగలిగింది. ప్రాకృతిక కాలుష్యం నిరోధించడానికి ప్రకృతిని మళ్లీ ఆరోగ్యవంతంగా జీవింప చేయడానికి ఏకైక పరిష్కారం, ఏకైక చికిత్స తరతరాల భారతీయత.. బీభత్సకాండ వల్ల జరుగుతున్న విధ్వంసాన్ని భారతదేశం శతాబ్దులుగా ప్రతిఘటించింది! వైవిధ్యాల మధ్య వైరుధ్యం లేని విశ్వ వ్యవస్థ భారతీయుల స్వప్నం, భారతీయుల సంకల్పం, భారతీయుల లక్ష్యం, భారతీయుల జీవనం కావడమే విజయవంతమైన ఈ ప్రతిఘటనకు ప్రాతిపదిక! వైవిధ్యాలను - మత వైవిధ్యాలను, భాషా వైవిధ్యాలను, ఇతరేతర అసంఖ్యాక వైవిధ్యాలను అనాది నుంచి ఆధునిక కాలం వరకు భారతీయులు పరిరక్షిస్తున్నట్టుగానే ప్రపంచంలోని ఇతర దేశాలవారు కూడ రక్షించాలన్నది మోదీ ప్రసంగంలోని 'ధ్వని'.. వైవిధ్య పరిరక్షణ బీభత్స విధ్వంసానికి విరుగుడు.. 'ప్రపంచీకరణ' నియమాలను పాటించి ఇతరదేశాల హక్కులను సంరక్షించాలన్నది ప్రతి దేశానికి నరేంద్రమోదీ చెప్పిన పాఠం.

ఎడారిలో ఎడబాస్తున్న జీవితాలు

సౌదీ అరేబియాలోను, ఆ దేశానికి పొరుగున ఉన్న అరబ్బీ దేశాలలోను ప్రవాస భారతీయులు అమానుష వివక్షకు పాశవిక చిత్రహింసలకు గురి అవుతుండడం గురించి మనదేశంలో పెద్దగా ప్రచారం కావడం లేదు. ఉపాధి కోసం సౌదీ అరేబియా, కువాయిత్, ఖతార్, సమైక్య అరబ్ సంస్థానాలు - యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ - యూఏఈ-వంటి దేశాలకు వెళ్లిన భారతీయులకు ప్రభుత్వేతర వాణిజ్య సంస్థలు వేతనాలు చెల్లించకపోవడం సర్వసాధారణమైపోయింది. వేతనాలు దొరకని భారతీయ శ్రామికులు స్వదేశానికి తిరిగిరాలేక అక్కడ ఉండలేక ఆకలితో అలమటిస్తున్నారు. తరచూ ఏదో ఒక వాణిజ్య సంస్థ ఇలా నెలల తరబడి జీతాలు చెల్లించకపోవడంతో భారతీయ ప్రవాసీ ప్రజలు నిరంతరం ఆర్థిక మానసిక అభద్రతకు గురి అవుతున్నారు! పనిచేయించుకొని వేతనాలను ఎగవేస్తున్న 'వాణిజ్య సంస్థల'కు వ్యతిరేకంగా న్యాయస్థానాలలో ఫిర్యాదు చేయడం గురించి, చేయవలసిన పద్ధతి గురించి తెలియని భారతీయ ఉద్యోగులు కార్మికులు మౌనంగా రోదిస్తున్నారు! కొంతమంది మాత్రమే న్యాయస్థానాలలో ఫిర్యాదు చేయగలుగు తున్నారు. ఇలా ఫిర్యాదు చేసిన ప్రవాస భారతీయులకు ఎక్కువ సందరాలలో న్యాయం జరగడం లేదు. వేతనాలను చెల్లించవలసిందిగా కొన్ని సంస్థలను న్యాయస్థానాలు ఆదేశించి నప్పటికీ ఆయా సంస్థలవారు లెక్కచేయకపోవడం, న్యాయస్థానాలకెక్కిన ఉద్యోగులను, కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడం వంటి సంఘటనలు సంభవిస్తూనే ఉండడం ఏళ్ల తరబడి కొనసాగుతున్న దారుణం! ఇటీవల సౌదీ అరేబియాకు చెందిన ఒక సంస్థను భారతీయ ఉద్యోగులకు జీతాలు చెల్లించవలసిందిగా ఒక స్థానిక న్యాయస్థానం ఆదేశించిందట. కానీ ఆ సంస్థవారు జీతాలు చెల్లించక పోవడంతో దాదాపు రెండు వందలమంది ఉద్యోగులు వీధులలో పడి బికారులవలె సంచరిస్తున్నారట! కువాయిత్‌లో కూడ అనేక సంస్థలు వందలాది భారతీయులకు వేతనాలను ఎగవేస్తు న్నాయి. మన విదేశ వ్యవహారాల సహాయ మంత్రి విజయకుమార్ సింగ్ ఇటీవల కువాయిత్‌ను సందర్శించినప్పుడు ఈ వైపరీత్యం బయటపడింది. మన మంత్రి విజ్ఞప్తి మేరకు కువాయిత్ ప్రభుత్వం ఈ వేతన సమస్యను పరిష్కరించనున్నట్టు 'హామీ' ఇచ్చిందట. ఈ హామీ ఎప్పుడు కార్యరూపం ధరించగలదన్నది స్పష్టం కాలేదు. అనేక నెలల తరబడి జీతాలు దొరకని భారతీయులు 'కార్మిక శిబిరాల'లో తలదాచుకున్నారట! ఈ శిబిరాలలో కొన్ని 'సంస్థలు' అన్నపానీయాలను సమకూర్చుతున్నప్పటికీ ఈ కార్మికుల సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం లభించలేదు. ఈ కార్మిక శిబిరాల - లేబర్‌కాంప్స్-తో వ్యాధిగ్రస్తులవుతున్నవారికి వైద్య చికిత్సలు అందుబాటులో లేవు. కువాయిత్‌లో పనిచేస్తున్న భారతీయ వైద్యులు కొందరు ఈ అభాగ్యులకు ఉచితంగా చికిత్స చేస్తుండడం కొంత ఊరట కలిగిస్తోందట...కువాయిత్, 'యూఏఈ' వంటి 'పారశీక సింధుశాఖ' - పర్షియన్ గల్ఫ్ - దేశాలలో భారతీయుల కడగండ్లు ఈ 'వేతనాల' సమస్య ఒక ప్రతీక మాత్రమే! ప్రభుత్వాలు, ప్రభుత్వేతరులు రకరకాలుగా భారతీయ కార్మికులను అమానవీయ బీభత్సకాండకు బలి చేస్తున్నారు. సౌదీ అరేబియాలో 'గృహ సహాయిక'గా పనిచేస్తుండిన ఒక భారతీయ మహిళను ఆ ఇంటి యజమానురాలు రెండవ అంతస్థునుంచి కిందికి తోసేసింది, మరో యజమానురాలు భారతీయ గృహ సహాయిక వీపుపై 'పెనము' కాల్చి పైశాచిక 'ముద్ర'లను వేసింది. నిస్సహాయులైన ఈ భారతదేశపు పనికత్తెలను, ఇతర గృహ కార్మికులను నిర్దయగా రోజుల తరబడి గదులలో కుక్కి నిర్బంధించిన ఘటనలు తిండిపెట్టకుండా రోజుల తరబడి మాడ్చిన ఘటనలు ఈ 'ఇస్లాం మతరాజ్యాల'లో కోకొల్లలు! సర్వమత సమభావ ప్రజాస్వామ్య దేశాలలో ప్రతి 'దారుణం' తక్షణం ప్రచారమౌతుంది. మత రాజ్యాంగ వ్యవస్థలున్న దేశాలలోను, ఇతర నియంతృత్వ దేశాలలోను జరిగిపోతున్న ఘోరాలు తొందరగా బయటపడవు. ఆయా దేశాలలోని స్థానికులు అన్యాయాలకు గురి అయినప్పుడు కూడ అవాస్తవాలు బయట దేశాలకు చాలా ఆలస్యంగా పొక్కుతున్నాయి. విదేశీయుల విషాద గాథలకు ప్రచారం మరింత తక్కువ. కడప జిల్లాకు చెందిన పి.సుబ్బలక్ష్మి అనే మహిళను సౌదీ అరేబియా రాజధాని రియాద్ నగరంలోనే 'మూడు నెలల పాటు' గృహ నిర్బంధంలో ఉంచారట! ఆమెచేత 'శౌచ గవాక్షం' - టాయిలెట్ - లోని నీరు బల వంతంగా తాగించారట! మూడు నెలలు అలా 'చీకటి గది'లో అలమటించిన ఈ భారతీయ మహిళ జూన్ పదకొండవ తేదీన మళ్లీ వెలుగు ముఖం చూడగలిగింది. ఆమె స్వదేశానికి తిరిగి రాగలగడం దైవఘటన.. కానీ తిరిగి రాలేక 'ఎడారి' చీకటి గుదారాలలో పడి ఉన్నవారు ఎందరో..?!ప్రభుత్వేతర సంస్థలు, స్థానిక ప్రజలు మాత్రమే కాదు ఈ 'గల్ఫ్' దేశాల ప్రభుత్వాలు సైతం భారతీయ కార్మికులను విచిత్ర హింసలకు గురిచేస్తుండడం నడుస్తున్న పైశాచిక క్రీడ. యజమానులు దాఖలు చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ప్రాతిపదికగా ఈ గల్ఫ్ దేశాలలో పోలీసులు భారతీయ ప్రవాసులను నిరవధికంగా నిర్బంధంపాలు చేస్తుండడం 'ప్రభుత్వ బీభత్స కాండ'కు నిదర్శనం. జగిత్యాలకు చెందిన డి మధుసూదన్ అనే యువకుడు 'రియాద్'లో కారు డ్రైవరుగా పనిచేశాడు. పట్టభద్రుడైన మధుసూదన్‌కు యజమాని వేతనం సరిగా చెల్లించలేదు. వివిధ రకాలుగా హింసించాడు! ఈ హింసాకాండను సహించలేని 'వాహన చోదకుడు' రాజీనామా చేశాడు, కానీ యజమాని అంగీకరించలేదు. మధుసూదన్‌కు చెందిన 'పాస్‌పోర్ట్'ను ఇతర అధికార పత్రాలను తిరిగి ఇవ్వడానికి నిరాకరించాడు. విధిలేక పారిపోయిన మధుసూదన్ రియాద్‌లో మన దౌత్య కార్యాలయానికి చేరుకున్నాడు. దౌత్య కార్యాలయం సహాయంతో విమానమెక్కి స్వదేశానికి రానున్న మధుసూదన్ విమానాశ్రయంలో 'రియాద్' పోలీసులు నిర్బంధించి తీసుకువెళ్లారు. మధుసూదన్ తన కారును దొంగిలించినట్టు ఆ యజమాని ఫిర్యాదు చేశాడట. తెలంగాణ ప్రాంతానికి చెందిన దాదాపు ఇరవైమంది ఇలా అసత్య ఆరోపణలకు బలై సౌదీ అరేబియా జైళ్లలో మగ్గుతున్నారట! కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఈ 'గల్ఫ్ దారుణాలను ఎప్పటికప్పుడు నిరోధించలేకపోతోంది?? గత సెప్టెంబర్ నాటి గణాంకాల ప్రకారం సౌదీ అరేబియాలోని జైళ్లలో రెండువేల మందికి పైగా భారతీయులు మగ్గుతున్నారట! మరణించిన కార్మికుల మృతదేహాలను మనదేశానికి తరలించడానికి వలసిన వ్యయాన్ని ఆయా సంస్థల యజమానులు చెల్లించాలన్న నిబంధనను సౌదీ ప్రభుత్వం అమలు జరిపించకపోవడం అమానుష, చిత్తవృత్తికి పరాకాష! అనేకమంది భారతీయ కార్మికుల మృతదేహాలు సౌదీ అరేబియాలోని 'వైద్యగృహా'లలో నెలల తరబడి పడి ఉండడం ప్రచారం కాని విషాదం! ఖతార్, కువాయిత్, యూఏఈ 'జైళ్ల'లో సైతం వందలాది నిరపరాధి భారతీయులు ఏళ్ల తరబడి అలమటిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఢిల్లీలోని ఒక సౌదీ అరేబియా దౌత్యవేత్త, వాడి మిత్రులు ఇద్దరు మహిళలను తన ఇంటిలో అనేక నెలలు నిర్బంధించి సామూహిక లైంగిక అత్యాచారానికి గురిచేసినట్టు ధ్రువపడింది. కానీ 'పిశాచి'ని మన ప్రభుత్వం నిర్బంధించలేదు, వాడు దర్జాగా విమానమెక్కి స్వదేశానికి వెళ్లిపోయాడు.. ఇదీ తేడా!



బుద్ధుడు సందేశాలు



ధర్మరాజ్య స్థాపన

విశ్వాసంతో వారి ధర్మాన్ని స్వీకరింతురుగాక!" తర్వాత మారునివైపు తిరిగి ఇలా అన్నాడు: "అంతిమ నిర్వాణసిద్ధి ఇప్పుడు నాకక్కరలేదు. అంతకు ముందు స్త్రీ పురుషులు బౌద్ధ సంఘంగా సంఘటితం కావాలి. గృహస్థులైన స్త్రీ పురుషులు కూడా ఉపదేశం పొంది, సుశిక్షితులై, ధర్మాన్ని ఆచరిస్తూ, కర్తవ్య పరాయణులై, ఇతరులకు కూడా ధర్మాన్ని బోధించి, బౌద్ధ సిద్ధాంతాన్ని సుప్రతిష్ఠితం చేయాలి. దేశదేశాలన్నిటా ఈ సత్యం వ్యాపించాలి. సర్వ మానవాళికి ఈ సందేశం అందేవరకు నేను మరణించను." ఈ మాటలు విని బ్రహ్మసహంపతి సంతసించాడు. బుద్ధుడు తన కోరికను మన్నించాడని, లోకానికి సత్యాన్ని బోధిస్తాడని గ్రహించాడు.

ధర్మరాజ్య స్థాపన

తన సిద్ధాంత సౌరభాలను నలుదిక్కులా వెదజల్లాలని నిశ్చయించిన బుద్ధ భగవానుడు ఇలా ఆలోచించాడు. మొదట ఈ సిద్ధాంతాన్ని ఎవరికి బోధించాలి? నా పాత ఉపదేశికులంతా మరణించారు. ఈ శుభసందేశాన్ని వారు సంతోషంతో స్వీకరించేవారు. అయితే నా ఐదుగురు అనుచరులు బ్రతికే ఉన్నారు. వారి దగ్గరకు వెళతాను. ఈ ముక్తి సందేశాన్ని మొదట వారికే వినిపిస్తాను.

ఆ సమయంలో ఆ ఐదుగురు భిక్షువులు కాశీలోని హరిణ వనంలో నివసిస్తున్నారు. బుద్ధుడు అక్కడికే బయలుదేరాడు. వారి సహాయం, సానుభూతి తనకెంతో అవసరమైనప్పుడు వారు తనని విడిచిపోయినా, ఆయన దానిని మనస్సులో పెట్టుకోలేదు. వారు తనకు చేసిన సేవలనే గుర్తు పెట్టుకొని, వారు పడుతున్న కష్టాలకు జాలిపడి భగవానుడు వారి దగ్గరకు వెళ్ళాడు. జైన బ్రాహ్మణ యువకుడు, పాత మిత్రుడు అయిన ఉపకుడు భగవానుని ఠీవిని, ఆనంద వదనాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. "మిత్రమా! నీ ముఖం ప్రశాంతంగా ఉంది, నీ కళ్ళు తెల్లగా మెరుస్తున్నాయి. ఈ నిర్మల నేత్రాలు నీవు సిద్ధి పొందినట్లు సూచిస్తున్నాయి," అన్నాడు. దానికి సమాధానంగా బుద్ధుడు ఇలా చెప్పాడు. "అహంకారాన్ని నిర్మూలించి నేను ముక్తిని పొందాను.

దిన ఫలాలు

శనివారం -27-1-2018

మేషం: మేషం : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. వ్యాపారాభివృద్ధికి చేయు కృషి సత్ఫలితాలనిస్తుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

వృషభం: ధనానికి ఇబ్బంది ఉండదు. కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రముఖుల సందర్శనం సాధ్యంకాదు. సాంఘిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది.

మిథునం: వ్యాపారులకు అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. పాత మిత్రుల కలయికతో గత విషయాలు జ్ఞప్తికి రాగలవు. హితోక్తులు మీపై మంచి ప్రభావం చూపుతాయి.

కర్కాటకం: ఒకరికి సహాయం చేసి మరొకరి ఆగ్రహానికి గురవుతారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

సింహం: మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. అంతరంగిక విషయాలు వెల్లడించవద్దు. నిరుద్యోగులకు అవకాశాలను తక్షణం వినియోగించుకోండి.

కన్య: రాజకీయ నాయకులు ప్రయాణాలలో మెళకువ అవసరం. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. టెండర్లు, ఏజెన్సీలు చేజిక్కించుకుంటారు.

తుల: మీ అభిరుచులకు తగిన విధంగా కుటుంబ సభ్యులు మసలుకుంటారు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. మిత్రులను కలుసుకుంటారు.

వృశ్చికం: కిరాణా, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. సమావేశానికి ఏర్పాట్లు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

ధనస్సు: అతిథి మర్యాదలు, బాగుగా నిర్వహిస్తారు. రాజకీయ నాయకుల పర్యటనల్లో ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. సంఘంలో ప్రతిష్టలు పెరుగుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.

మకరం: పట్టుదలతో ముందుకు సాగండి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. బంధువుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి.

కుంభం: మీ శ్రీమతికి మీరంటే ప్రత్యేకాభిమానం కలుగుతుంది. గత తప్పిదాలు పునరావృతంకాకుండా జాగ్రత్త వహించండి. వృత్తుల వారికి బాధ్యతల్లో ఏకాగ్రత అవసరం.

మీనం: ప్రేమికుల ఆలోచనలు పెడదారి పట్టే ఆస్కారం ఉంది. వ్యాపార వర్గాల వారి మాటతీరు, స్కీములు కొనుగోలు దార్లను ఆకట్టుకుంటాయి.

ఆరోగ్యం

బీపీ (రక్తపోటు) నియంత్రణలో మనం తీసుకునే ఆహారం కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. సులభంగా జీర్ణమయ్యే ఆహారం తీసుకుంటేనే తగిన ఫలితం ఉంటుంది. అధిక రక్తపోటు ఉన్నవారు ఉప్పుని తక్కువగా ఉపయోగించాలన్న విషయం తెలిసిందే. దీంతో పాటు కాలానికి అనుగుణంగా అన్ని రకాల పండ్లను ఎక్కువగా తినాలి. ప్రధానంగా ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు, మసాలాలు, కొవ్వు పదార్థాలకు మాత్రం దూరంగా ఉండాలి. మాంసాహారం తినడం, మద్యపానం, ధూమపానం వంటివి చేయకూడదు. బీపీ రోగులు ఎప్పుడూ ఒకే వేళలో భోజనం చేయాల్సిన అవసరం ఉంది. దీనికి తోడు వారు అన్ని పోషకాలు ఉండే సమతుల ఆహారం కూడా తీసుకోవాలి. పండ్లు, పండ్ల రసాలను కనీసం రోజుకు 3 సార్లు తీసుకుంటే ఫలితం ఉంటుంది. ఈ క్రమంలోనే బీపీ పెరగకుండా ఉండేందుకు కింద చెప్పిన విధంగా పలు పోషకాలు ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఆహారాలు ఏమిటంటే...

అన్ని పండ్లలోనూ, ఆలుగడ్డలు, పాలకూర, టమాటా, అరటికాయ, నారింజ, డ్రై ఫ్రూట్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే పొటాషియం సరిగ్గా అంది తద్వారా బీపీ కంట్రోల్ లో ఉంటుంది. గుండె కండరాల సంకోచ, వ్యాకోచాలకు కాల్షియం చాలా అవసరం. తక్కువ కొవ్వు ఉన్న పాలు, పెరుగు, పచ్చని ఆకుకూరలు, బాదంపప్పులలో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. అన్ని రకాల తృణ ధాన్యాల్లో పీచు పదార్థాలు (ఫైబర్) చాలా ఎక్కువగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే బీపీ అదుపులో ఉంటుంది. చేపలు, ఆవనూనె, వాల్‌నట్స్, గోధుమ, రాజ్మా, ఆవాలు, సోయాబీన్ వంటి వాటిలో ఇవి పుష్కలంగా లభిస్తాయి. ఈ ఆహారాలను తరచూ తీసుకుంటే బీపీని తగ్గించుకోవచ్చు.



బీపీ అదుపులో ఉండాలంటే.. వీటిని తినాలి..!

చరిత్రలో జనవరి 27



1926: మొట్టమొదటి సారి టెలివిజన్ ను - లండన్ లో - ప్రదర్శించారు.

1928: ప్రముఖ కవి, రచయిత, న్యాయవాది, కళాప్రపూర్ణ, పోతుకూచి సాంబశివరావు జననం.

1974 : శ్రీలంకకు చెందిన మాజీ క్రికెట్ ఆటగాడు చమిందా వాస్ జననం.

1979 : ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు డానియెల్ వెట్టోరీ జననం.

1986 : ప్రముఖ న్యాయవాది మరియు మంత్రివర్యులు అనగాని భగవంతరావు మరణం.

1988: భారత్‌లో హెలికాప్టర్ ద్వారా ఉత్తరాల రవాణాను ప్రారంభించారు.

2009 : ప్రసిద్ధుడైన రాజనీతివేత్త, రచయిత, స్వాతంత్ర సమరయోధుడు రామస్వామి వెంకట్రామన్ మరణం.

తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27 వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్రపురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. ఇతడు అవివాహితుడు. కథారచయితగా ఇతడు దాదాపు 350 కథలు వ్రాశాడు. ఇతని కథలు ఆంధ్ర పత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింపబడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తకరూపంలో వెలువడ్డాయి. ఇతని కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ మరియు ఆంగ్ల భాషల్లోకి అనువదించబడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. ఇతడు ఐదు నవలలు వ్రాశాడు. అన్వేషణ నవలకు మద్రాసు తెలుగు భాషా సమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో ఉపవాచకంగా నిర్ణయించింది. ఉదయకిరణాలు నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. సాంబశివరావు తన 91వ యేట 2017, ఆగష్టు 6వ తేదీన మరణించాడు.


తిరుమల చరితామృతం

సుఖశాంతులకు, దుర్భిక్ష నివారణకు, ఈ సంపన్నులందరూ క్రతువులూ, యజ్ఞాలూ నిరంతరం చేసేవారు. వేదధర్మంలో మూల స్తంభమైన 'కర్మసిద్ధాంతాన్ని ప్రజలకు అర్థమయ్యేట్ల ప్రతిరోజూ ప్రతి దేవాలయంలో పండితులచే నిరంతర పురాణ ప్రవచనాలు జరిగేవి. భారత, భాగవత, రామాయణాలు, భగవద్గీత, ఉపనిషత్తులపై ఏడాది పొడుగునా ప్రవచనాలు జరుగుతూండటంతో, శాస్త్రం అభ్యసించాల్సిన అవసరం లేకుండానే శాస్త్రజ్ఞానం, సామాన్యులకు అర్థమయ్యే అవకాశం వుండేది. ఇదికాక పాఠశాలల్లో, పెద్దబాలశిక్ష నుండి అన్ని తరగతులలో ప్రతి విద్యార్థికీ, ధర్మం, న్యాయం, నీతి బోధన శతకాల ద్వారా, సుభాషితాల ద్వారా, పురాణ ఘట్టాల ద్వారా పాఠ్యాంశాలుగా వుండి, పౌరులు ధార్మికులుగా తయారవడానికి అవకాశాలుండేవి. ఇవికాక, ఉమ్మడి కుటుంబాలలో, తాతలు, అమ్మమ్మలు, మిగిలిన పెద్దలు చెప్పే నీతికథలు, జరిపే ధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ప్రయత్నం లేకుండానే, నీతి ధర్మం, సంస్కృతి, సంప్రదాయం అలవడే అవకాశాలుండేవి.

తురుష్కుల పాలనలో కాని, ఇంగ్లీషువారి పాలనలో కాని ఈ సత్సంప్రదాయాలు మార్చే ప్రయత్నాన్ని ప్రభుత్వాలు చేయలేదు. ఆలయాలు, సంస్కృతీ సంప్రదాయాలకూ, ధర్మాచరణకు, హిందూ ధర్మ పరిరక్షణకు నిలయాలుగా వుండి, తరతరాలుగా ఈ విధానాలు కొనసాగటానికి దోహదమయ్యాయి. ఈ విధానాలు చూసే, లార్డ్ మెకాలే వాపోయాడు. ఈ విధానాలు పాడు చేయలేక, ఉపాధికి వీలయిన ఆంగ్లబోధనా పద్ధతులు ప్రవేశపెట్టి, మధ్య తరగతి వారిలో కొంత మార్పు తేవడానికి ప్రయత్నించాడు.

ప్రాచీన కాలం నుండి హిందూ సమాజంలో, మఠాధిపతులు, పీఠాధిపతులు, సన్యాసులు ధర్మప్రచారం పరిరక్షణలలో ప్రధాన పాత్ర పోషించారు. చాలా ఆలయాలు వారి అధీనంలో వుండేవి. రాజులు, ధనికులు భూరి విరాళాలు, మడిమాన్యాలు ఇచ్చే ఆనవాయితీ వుండటమే కాక, అలా ఇచ్చిన భూములపై, గ్రామాలపై శిస్తుల మాఫీ కూడా వుండటంతో, దేవాలయాలకూ, మఠాలకూ పీఠాలకు మంచి ఆదాయాలు వుండేవి. ఎవరినీ ఆశ్రయించకుండా, ఇతరుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడకుండా, వీరు మతపరమైన ధార్మిక కార్యక్రమాలు చేయడానికి వీలయ్యేది. వేద పాఠశాలలు, శాస్త్రపాఠశాలలు స్థాపించి, పండితులను తయారుచేసి ధర్మపరిరక్షణకు నియోగించే సానుకూలం ఈ మఠాధిపతులకు, పీఠాధిపతులకుండేది. సమాజంలో మంచి గౌరవం, ఆదరణ, ఆచారవ్యవహారాలపై ఆధిపత్యం ఉండేది. రాజులూ, పేదలూ అన్న వివక్ష లేకుండా వీరి అభిప్రాయాలను ఆదరించేవారు. వారు కూడా సామాజిక శాంతి భద్రతల కోసం, శత్రుసంహారం కోసం, రాజు, ప్రజల క్షేమంకోసం తమ వంతు ఆధ్యాత్మిక సహాయం చేస్తూ, సమాజంలో ఆస్తికత పెంచడానికి తోడ్పడేవారు.

దేవుడి మాన్యాలు అంటే ప్రత్యేక గౌరవం



విజయనగర రాజుల కాలం నాటి పరిస్థితులు అదివరకు చూశాం కదా! దేవాలయాలకు, మఠాలకు, పీఠాలకు వేద/శాస్త్ర పాఠశాలలకు ప్రత్యేకంగా శిస్తులున్నీ మాఫీలు చేయడమేకాక, ప్రభుత్వాధికారులే ఈ మాన్యాల నుండి రావల్సిన ఆదాయాన్ని వసూలు చేసి ఆయా సంస్థలకు పంపే ఏర్పాటు వుండేది. దేవుడి మాన్యాలు అంటే ప్రత్యేక గౌరవం వుండేది. ఎవరైనా మోసం చేస్తే రాజధిక్కారంగా పరిగణించి శిక్షించబడేవారు. అలా ప్రజలు, ప్రభువులు ధార్మికులై, ధర్మ రక్షణ చేస్తూ, ఆ కార్యక్రమాలలో నిమగ్నులైన వారికందరికీ, మఠాధిపతులకు, పీఠాధిపతులకు, ధార్మిక సంస్థలకు, దేవాలయాలకు ప్రోత్సాహాన్నిస్తూ ధర్మాచరణకు, పరిరక్షణకు దోహదం చేశారు. విజయనగర రాజ్యపతనం తర్వాత, ఈ పరిస్థితులలో కొంత మార్పులు వచ్చినా, కొన్ని దేవాలయాల ఆదాయాలు కొల్లగొట్టబడినా, ప్రజల ధార్మిక విధానాల్లో మార్పు లేకపోవడం వలన ధర్మప్రచారానికి హాని జరగలేదు. ఈస్టిండియా కంపెనీ పాలనలో చాలా పెద్ద మార్పులు జరిగాయి. ఆలయాల భూముల్ని - ముఖ్యంగా, తిరుమల తిరుపతి దేవస్థానాల్ని - ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, బ్రాహ్మణులపై దెబ్బ తీయాలని, ఆలయాల మడి మాన్యాలపై, వేద శాస్త్ర పాఠశాల భూములపై మఠాల మాన్యాలపై, శిస్తు మాఫీ రద్దు చేయబడినా.. ఆదాయాలు కొంత తగ్గాయే కాని, కార్యక్రమాలకు పెద్ద హాని జరుగలేదు. ప్రభుత్వ వైఖరి తెలుసుకున్న ధనికులు, ప్రజలూ, మతపరమైన ధార్మిక విషయాలలో కొంత ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ సంస్థలను ఆ గడ్డుకాలంలో ఆదుకున్నారు. 19వ శతాబ్దంలో ఆంగ్ల పాలకులు (మొదట కంపెనీవారు, తర్వాత ఆంగ్లప్రభుత్వం) మత సంస్థల విషయంలో జోక్యం చేసు కోరాదన్న నిర్ణయంతో, ఈ సంస్థల మాన్యాలూ, ఆదాయాలూ వీరి అధీనంలోకి పూర్తిగా రావడం జరిగి, మతపర కార్యకలాపాలలో స్వేచ్ఛతో, హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచార కార్యక్రమాలు మంచి ఊపందుకొన్నాయి.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శనివారం 27-1-2018

ప్రతిభకు పురస్కారం



ఎన్ఏడి, న్యూస్‌లీడర్: ప్రొహిబిషన్, ఎక్సైజ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ పి.తేజో వెంకట కుమార్‌కు ప్రతిభకు పురస్కారం లభించింది. స్థానిక జీవీఎంసీ 67 వార్డులో నివాసం ఉంటున్న ఆయనకు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఆయనకు పురస్కారం లభించింది.

దేశభక్తి నిండుగా... గణతంత్ర పండగ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
తహసీల్దార్ కార్యాలయంలో 69వ గణతంత్ర దినోత్సవవేడుకలను పురస్కరించుకొని శుక్రవారం తహసీల్దార్ సత్యనారాయణ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మనమంతా కలిసిమెలిసి అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌కు ప్రతి ఒక్కరూ కృషి చేసి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. వెంకటరమణ, ఈవోఆర్‌డి అప్పలరాజు, డీటీ శ్రీరామ్మూర్తి, ఆర్ఐ నవీన్, అచ్చిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఏవీ స్కూల్‌లో.... డీఏవీ స్కూల్‌లో 69వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ ఎస్. విద్యాసాగర్ హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవవందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని దేశానికి, సమాజానికి మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చే విధంగా అందరూ తయారుకావాలన్నారు. సమాజ సేవ చేసేందుకు పోలీస్, ఆర్మీ, నేవీ అనే కాకుండా ప్రతి ఒక్కరూ కూడా సమాజసేవకు కృషి చేయాలని ఆయన అన్నారు. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఏవీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. శ్రీహరి, పాఠశాల సిబ్బంది , విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



దైట్ కళాశాలలో గౌరవవందనం చేస్తున్న దైట్ కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్

తుమ్మపాలలో.... తుమ్మపాల జెడ్పీ హైస్కూల్‌లో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు ఎన్. శ్రీనివాసరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.ఎల్ఎన్ మూర్తి, ఎస్. ప్రసాదరావు, ప్రభాకర్‌రావు, సీహెచ్‌వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ ఆలయం వద్ద.... శ్రీ హేమగిరి కనకదుర్గమ్మ వారి ఆలయం ప్రాంగణం వద్ద 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన నాగేశ్వరరావు, యల్ల త్రినాథరావు, నారిపిల్లి సత్యారావు, మళ్ల భోగలింగం, గొన్నాబత్తుల వెంకటరమణ, ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి ధర్మాచార్యులు పాల్గొన్నారు.

దైట్ కళాశాలలో... స్థానిక దైట్ కళాశాలలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్ జాతీయపతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమంతా సమిష్టి కృషితో కలిసిమెలిసి పనిచేసి దేశాన్ని ప్రథమస్థానంలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమరేంద్ర, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

భాష్యం స్కూల్‌లో... పట్టణంలోని భాష్యంలో స్కూల్‌లో 69వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ శేషగిరిరావు జాతీయపతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పెదహైస్కూల్‌లో... పెదహైస్కూల్‌లో 69వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డీవీఎస్ శర్మ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు ఎన్.సత్యం, లెక్కల రమణ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో.... పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 69వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రిజిస్ట్రార్ పురుషోత్తం జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

వైసీపీ కార్యాలయంలో... స్థానిక పూడిమడకరోడ్డులో గల వైసీపీ కార్యాలయంలో 69వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వైసీపీ అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి గుడివాడ అమర్‌నాథ్ జాతీయపతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్, మళ్ల బుల్లిబాబు, గొర్లి సూరిబాబు,జాజుల రమేష్, వేగి త్రినాథ్, భీశెట్టి జగన్, ఆళ్ల నాగేశ్వరరావు, మరిపల్లి శోభ, మళ్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


హేమగిరి కళ్యాణగిరి కనకదుర్గమ్మకొండపై జెండా వందనం చేస్తున్న దృశ్యం

పట్టణ పోలీసుస్టేషన్‌లో... పట్టణ పోలీసుస్టేషన్‌లో పట్టణ సీఐ ఎస్.విద్యాసాగర్ 69వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఎం.శ్రీనివాసరావు, సూర్యప్రకాశ్, కామేశ్వరరావు, రైటర్ పూర్ణచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఏడిలో.. స్థానిక జీవీఎంసీ 40 వార్డు పార్వతి నగర్‌లో "సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 69వ గణతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బర్కత్ అలీ జాతీయ పతాకవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఈదుల రామారావు, ఎండీ.షఫీ, విష్ణు, కాశీ విశ్వేశ్వరావు, చిన్న, రామ కృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో.. హస్తానికి అనేది బ్రాంచి భాష్యం పాఠశాలలో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ కె మణికంఠారెడ్డి త్రివర్ణ పతాకాని ఎగురవేసి గౌర వందనం స్వీకరించారు. అనంతరము పాఠశాల ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దేశ నాయకుల చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాల బాలికలు వేసిన వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.షాలిని అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గాజువాకలో.. నేడు 69వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని గాజువాక లో గల పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. గాజువాక వర్తకసంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చిన అప్పారావు పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిస్కరించి వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిపిఎస్ నాగేశ్వరరావు, బొగ్గారపు వెంకటేశ్వర్లు, పూసర్ల వెంకటేశ్వర్లు,పి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పట్టణ పోలీసుస్టేషన్‌లో గౌరవ వందనం చేస్తున్న సీఐ విద్యాసాగర్, సిబ్బంది

ఎలమంచిలిలో.. 69వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, పాఠశాలల్లోను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశానికి ఎంతోమంది త్యాగమూర్తులు వారి ప్రాణాలను అర్పించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నా పూర్తి రాజ్యాంగ హక్కులతో 1949 జనవరి 26న భారతదేశానికి పూర్తిస్థాయిలో స్వాతంత్ర్యం వచ్చిన రోజు అని అందుకే దీనిని జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. దేశం కోసం పోరాడిన జాతీయ నాయకులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తన వంతు సహకారంగా స్వచ్ఛభారత్‌లో నూటికి నూరుశాతం పాల్గొని మున్సిపాలిటీని రాష్ట్రంలోని ప్రథమశ్రేణిలో నిలిపేం దుకు కృషి చేస్తారని కోరారు. ఇలాగే ఎంపీడీవో కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి ఎంపీఎస్ మూర్తి జెండా ఆవిష్కరణ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అప్పల రాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ సత్యనారాయణ, ట్రెజరీ కార్యాలయంలో ట్రెజరీ కర్రి జోగినాయుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ మలయాద్రి, వైస్ ప్రిన్సిపాల్ ఏపీ జగన్నాథం, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ విజయ్‌నాథ్, రూరల్ ఎస్ఐ రాము, పట్టణ ఎస్ఐ సత్యనారాయణలు జెండా ఆవిష్కరించారు. మండలంలోని పలు పాఠశాలలో జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆడారి శ్రీధర్, వైస్ చైర్మన్ కొఠారి సాంబ, జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి మళ్ల కొండబాబు, కౌన్సిలర్లు మళ్ల శైలజ, బొద్దేడ చంద్రరావు, పదాల సూరిబాబు, బొదెపు ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అమర్‌నాథ్

పరవాడలో.. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరవాడ మండలం అభివృద్ధి పథకంలో మొదటిస్థానంలో ఉందని ఆయన అన్నారు. ఇందుకుగాను ఐదుగురికి ఎమ్మెల్యే బండారు చేతుల మీదుగా ప్రశంసాల పత్రాలను అందజేశారు. ఈ ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో ఎంపీపీ మాస వరపు అప్పలనాయుడు, తహసీల్దార్ మల్లేశ్వరరావు, ఎంపీడీవో కరుణకు మారి, ఈవోఆర్‌డీ హేమసుందర్, పంచాయతీరాజ్ ఏఈ తదితరులు ఉన్నారు. తహసీల్దార్ కార్యాలయం పైన ఏడు లక్షల 40వేల రూపాయలు ఎంపీ నిధులతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పైల జగన్నాథరావు, డీటీ శ్యామ్ సుందర్, గ్రామసర్పంచ్ చుక్క రామునాయుడు, ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు, సిరపురపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

విజయశ్రీ ఆర్గానిక్స్ రక్తదాన శిబిరం...
69వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయశ్రీ ఆర్గానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేజీహెచ్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో బయోకాన్, వర్ధంతి ఫర్మ కంపెనీలకు చెందిన 80 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, మేనేజర్ జిలానీ, ప్రతినిధి కిరణ్‌వర్మ, ఎస్. వెంకటరావు, శివరామకృష్ణ పాల్గొన్నారు.





రూ. కోటి 50 లక్షలతో రైతు బజార్


పార్కు వలే శ్మశానవాటిక అభివృద్ధి

ఎమ్మెల్యే పీలా

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలో కూరగాయల మార్కెట్ వద్ద గల డీసీఎంఎస్ స్థలంలో కోటి 50 లక్షల రూపాయల నిధులతో రైతు బజారును ఏర్పాటు చేయనున్నట్టు స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం జీవీఎంసీ కమిషనర్ సుభానితో కలిసి కూరగాయల మార్కెట్, అరటిపళ్ల మార్కెట్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో గల వ్యర్థాలను ఇష్టం వచ్చినట్టుగా రోడ్లపైన, కాలువల్లోను వేయరాదని వ్యాపారులకు తెలిపారు. కూరగాయల గాంధీమార్కెట్‌లో షెడ్ల కింద దిమ్మలను, లైటింగ్ ఏర్పాటు చేయాలని చిల్లర వ్యాపారులు కోరగా తక్షణమే షెడ్ల కింద దిమ్మలను,అలాగే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ సహకారంతో కూరగాయల మార్కెట్‌ను కోటి 20 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. అరటిపళ్ల మార్కెట్‌లో షెడ్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనకాపల్లి, కశింకోట, మునగపాక, అచ్యుతాపురం, ఎలమంచిలి ప్రాంతాల రైతులు ఉపయోగార్థం రైతుబజారును ఏర్పాటు చేయనున్నట్టుగా ఆయన తెలిపారు. డీసీఎంఎస్ నుంచి తీసుకునే స్థలంనకు అద్దెను చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జీవీఎంసీ పరిధిలో గల మట్టిరోడ్లును సిమెంట్‌రోడ్లుగా మార్చేందుకు మున్సిపల్‌శాఖ మంత్రి నా రాయణ నిధులను మంజూరు చేశారన్నారు. అమృతా స్కీంలో అనకాపల్లి జోన్‌కు 26 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని పదివేల ఇళ్లకు ఉచితంగా తాగునీటి కనెక్షన్‌లను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.


కూరగాయల మార్కెట్‌లో చిరువ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

శ్మశానవాటికలో... నియోజకవర్గంలో గల 79 శ్మశానవాటికలను 10 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం గవరపాలెం సంతబయలు వద్ద గల శ్మశానవాటికను ఆయన అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ శ్మశానవాటిక అభివృద్ధికి కోటి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. శ్మశానవాటికలో జరుగుతున్న అభివృద్ధిపనులను ఆయన పరిశీలించారు. ఈ శ్మశానవాటికలో షెడ్లు, పార్కు,లైటింగ్ తదితర పనులను కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు శ్మశానవాటిక వద్ద గల గదిని ఏర్పాటు చేసి రిఫ్రిజేటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శ్మశానవాటికను ఒక పార్కు వలే అభివృద్ధి చేసి జిల్లాలోనే నంబర్‌వన్ శ్మశానవాటికను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభాని, డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ రాజశేఖర్, పార్టీ నాయకులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, మళ్ల సురేంద్ర, బీఎస్ఎంకే జోగినాయుడు, మళ్ల సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, కాండ్రేగుల చిన్న, సూరిశెట్టి జగదీష్, కొణతాల అప్పలనాయుడు, పీవీ రమణ, మళ్ల గణేష్, ఆడారి జగన్నాథరావు, కొణతాల సూకునాయుడు, కొణతాల కారుబాబు, బొద్దేడ మురళి, గొర్లిశేఖర్, బొద్దపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


శ్మశానవాటికలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీలా


దళిత తేజం- తెలుగుదేశం ప్రారంభం

గాజువాక, న్యూస్‌లీడర్
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దళిత తేజం- తెలుగుదేశం కార్యక్రమాన్ని స్థానిక తెదెపా పార్టీ కార్యాలయంలో జిల్లా తెదెపా ఎస్సీసెల్ ప్రెసిడెంట్ పుచ్చా విజయకుమయార్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పల్లా ఎనివాసరావు మాట్లాడుతూ చంద్రన్న ముందడుగు కార్యక్రమంలో దళితులకు తెదెపా అంగా ఉందని తెలిపారు. అంబేద్కర్ ఆశయం- చంద్రన్న ఆచరణ అన్న నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా దళితులు అంతా కలిసి ఉండాలనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని ఉన్నత స్థానానికి చేర్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పథకాలు ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పిలుపుమేరకు జనవరి 26 నుండి ఏప్రియల్ 14 వరకూ 82 రోజుల పాటు కార్యక్రమయాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డా.బిఆర్ అంబేద్కర్ జయంతి నాడు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఏప్రియల్ 20 వతేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా దళితులు భహిరంగ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి ముత్యాలు, సోమినాయుడు, శ్రీను, కళ్యాణం, రాజు, సన్యాసమ్మ పాల్గొన్నారు.


సమావేశంలో ఎమ్మెల్యే పల్లా

బోర్‌వెల్స్ ప్రారంభం

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 42 వార్డులో బోర్వెల్స్ టిడిపివార్డు అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరరావు ప్రారంభించారు. జివిఎంసి నిధులు 2.40 వేలతో ఈ బోర్‌వెల్స్ నిర్మాణం జరిగిందని వార్డ్ అధ్యక్షుడు అన్నారు. ఈ బోర్‌వెల్స్ బాపూజీనగర్, పోలీస్ కోటర్స్, న్యూ కరాస ప్రాంతాలలో బోర్‌వెల్స్ నిర్మాణం జరిగింది. ఈ బోర్‌వెల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ కార్యదర్శి పూసపాటి బలభద్రరాజు జనం కమిటీ సభ్యులు స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కారుణ్య నియామక జీవో విడుదల

ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
ప్రభుత్వం ఎయిడెడ్ సిబ్బందికి కారుణ్య నియామక జీవో విడుదల చేయటం పట్ల ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ఏపిటిజి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పలనాయుడు, సంజీవకుమార్‌లు హర్షం వ్యక్తం చేసారు. ఈసందర్భంగా వారు ఒక ప్రకటన చేశారు. 2004 సంవత్సరం నుంచి ఎయిడెడ్ పాఠశా లల్లో కారుణ్య నియామకాలను ప్రభుత్వం నిషేధించిందన్నారు. ఈమేరకు నేడు తిరిగి కారుణ్య నియామకాలు కొనసాగించుకోవచ్చని సూచిస్తు ప్రభుత్వం జీవో నంబర్ 10 విడుదల చేసిందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ పోరాట ఫలితంగానే ఎయిడెడ్ సిబ్బందికి కారుణ్య నియామక జీవో విడుదల అయ్యిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వానికి, ఏపిటిజి రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వరసిద్ధివినాయక 14వ వార్షికోత్సవం

ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
స్థానిక జీవీఎంసీ 67 వార్డులో భక్తుల ఇలవేల్పుగా ఉన్న, కొంగు బంగాం "మైన శ్రీ దుర్గాలమ్మ 'బంగారమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉన్న వరసిద్ధి వినాయక 14 వార్షికో మహోత్సవ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. త్రివేణి గ్రామాభ్యుదయ సేవా సంఘం బుచ్చిరాజుపాలెం



ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి వేకువ జాము నుండి గరిక పూజ, విశేష పూజలు, అర్చనలు చేశారు. అనంతరం ఆలయ ప్రధాన ప్రధాన చారి భక్తులకు విశేష తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రములో అధ్యక్షుడు బొమ్మిడి రమణ, కోశాధికారి తనకాల సత్తి బాబు, మాజీ కార్పొరేటర్ సమ్మి పైడి రాజు, పురెడ్డి పైడిరెడ్డి, ఎన్.గోపి, దొడ్డి సతీష్, దొడ్డి కన్నా (కనకరా), పురెడ్డి ఆనంద్ రెడ్డి, జి.కనక రాజు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

27న ఉచిత వైద్యశిబిరం

ఎన్ఏడి, న్యూస్‌లీడర్:
హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఫౌండర్ కర్రి శేష గిరిరావు తెలిపారు. ఈ మేరకు గ్రేటర్ విశాఖ 40 వ వార్డు పరిధి సాయినగర్ ఐదవ లైన్ వద్ద ప్రథమ హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. అంతకముందు అన్నమయ్య 12వ తరం వారసులు తాళ్ల పాక హరినారాయణాచార్యులు కార్యక్రమంలో పాల్గొని హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ లోగో ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జివిఎంసి అదనపు కమీషనర్ జి.వి.వి.ఎస్. మూర్తి, నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్, కన్వీనర్, స్వచ్ఛ విశాఖ బ్రాండ్ అంబాసిడర్స్ బాల మోహన్‌దాస్, చైతన్య స్రవంతి ఆర్గనైజేషన్ వ్యవస్థాప కురాలు షీరీన్ రెహ్మాన్, ప్రథమ హాస్పటల్ అధినేత పి.విశ్వేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ పెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అశోషియేషన్ అధ్యక్షులు ఉదయ్ షిరి నామె, పత్రిక సంపాదకులు లీడర్ దినపత్రిక అధినేత వి.వి.రమణమూర్తి, లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడూరి ప్రసాదరావు, స్వచ్ఛ విశాఖ బ్రాండ్ అంబాసిడర్ జీజా వలస రాజు, జివిఎంసి జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి, సహాయక వైద్యధికారి మురళీ మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎన్.నాగేశ్వరరావులు పాల్గొంటారని కార్యక్రమంలో భాగంగా పేద ప్రజలకు ఉచితంగా నిత్యావసర వస్తులు అందజేస్తామన్నారు.

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన సేవ: ఎమ్మెల్యే పల్లా


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా

గాజువాక : న్యూస్ లీడర్
సమాజంలో ఎంతో మంది కూడు, నీడ, గుడ్డ లేక అల్లాడిపోతున్నారని వారికి చేతనైన సహకారం అందించేందుకు ముందుకొచ్చేవారే నిజమైన సేవాభావాన్ని కలిగి ఉంటారని స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గురువారం కూర్మన్నపాలెంలో టిఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్టు నిర్వహించిన 19వ వార్షికోత్సవకార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరో విశిష్ట అతిథిగా గాజువాక వైసిపి సమన్వయ కర్త తిప్పలనాగిరెడ్డి, పెందుర్తి మాజీ శాసన సభ్యులు, వైసిపి నాయకులు తిప్పల గురుమూర్తిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ వారి వారి సంపాధనలో కొంత పేదలకు కేటాయించి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని తెలిపారు. సమాజంలో మంచిని పోషించడానికి సేవా బావమే ప్రధాన భాగమని తెలిపారు. మహాత్మాగాంధీ, మదర్ థెరెస్సా, అబ్దుల్ కలాం లాంటి మహానేతలు ఇచ్చిన స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని తెలిపారు. అనంతరం 7 వందల మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ 19 ఏళ్ళగా సమాజసేవా కార్యక్రమాల్లో నేనున్నానంటూ ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న టి ఆర్ ఆర్ ట్రస్టు అధినేత తిప్పల రమణారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లేళ్ళ కోటేశ్వరరావు, చిరంజీవి అభిమాన సంఘాల నేతలు పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్ సారధులకు అభినందనలు

గాజువాక : న్యూస్‌లీడర్
విద్యతో పాటుగా క్రీడలూ యువతకు మంచి జీవితాన్ని అందించే వారదులని రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోషియేషన్ అధ్యక్షులు డా కరణంరెడ్డి నర్సింగరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈనెల 16 నుండి 20వ తేదీ వరకూ ఢిల్లీలో జరిగిన నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థులను అభి నందించారు. ఇంటర్ నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైన టి దుర్గా, పుష్పరాజ్, హరిలను అభినం దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూ లు నుండి 4 పతకాలు, రాజమండ్రి నుండి 6 పతకాలు, విశాఖకు 3 బంగారు, 7 సిల్వర్,6 బ్రాంజ్ మెడల్స్ సాధించిన వీరు రాష్ట్ర ప్రతిష్టను పెంచారని తెలిపారు. క్రీడలుజీవితానికి ఉద్యోగ భద్రతలను పెంచుతాయని తెలిపారు. యువత క్రీడల పట్ల ఆకర్షితులై ఉండాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విద్యా హబ్ గానే కాకుండా చక్కని క్రీడలు అందించే క్రీడాకారులను ప్రపంచానికి అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జి ఆనంద బాలు, కోచ్‌లు సునీల్‌కుమార్, శాంత పాల్గొన్నారు.


కిక్ బాక్సింగ్ విజేతలను అభినందిస్తున్న కెఎస్ఆర్

ఓటు దినోత్సవం సందర్భం గా ముగ్గులు పోటీలు

మల్కాపురం, న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసి 49 వార్డు దుర్గానగర్ లో జీవీఎంసీ ప్రాథమిక స్కూల్ లో గురువారం ఓటు దినోత్సవం సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు . అర్.ఐ.రత్నరాజు మట్లాడుతూ ఓటు మన అందరి జన్మ హక్కు అన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి అన్నారు అనంతరం ముగ్గులు .పోటీలు విజేతలకు బహుమతు అంద జేశారు . ఈ కార్యక్రమం నాకు 49 వార్డు బిల్ కలెక్టర్ నాగేశ్వరరావు , 49 వార్డు బాత్ లెవెల్ ఆఫీసర్స్ , స్కూల్ సిబ్బంది పాల్గున్నారు.

వైఎస్సార్‌సీపీ నూతన కమిటీ నియామకం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మద్దిలపాలెం వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజక వర్గ కార్యాలయంలో 19వ వార్డు నూతన కమిటీ నియామకం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ ఇంచార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ హారయ్యారు. పార్టీ బలోపేతం చేయుటకు యువకులకు ప్రోత్స హాన్ని ఇచ్చే విధంగా పదవులను కేటాయించారు. జగన్మోహన్‌రెడ్డి భవిష్యత్‌లో స్వర్ణయుగం తీసుకువస్తారని దానికి అనుగుణంగా అందరూ కష్టపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ఇన్‌ఛార్జ్ కరుణాకరరెడ్డి, బుజ్జి, జగన్నాథం పాల్గొన్నారు. నూతన కమిటీలో వార్డు అధ్యక్షుడిగా సక్కళ్ళ త్రినాథ్, మహిళ అధ్యక్షులుగా స్వర్ణ యూత అధ్యక్షులుగా తులసీరావు ఎన్నికైయ్యారు.

బాక్సింగ్ విజేతలకు మంత్రి అభినందన



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయ గ్రామీణ బాక్సింగ్ పోటీల్లో విజయం సాధించిన అక్కాచెల్లెళ్ళు సబితాబసుం,కె.అఫరీన్‌లను రాష్ట్ర మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీరి విజయం జిల్లాకు గుర్తింపు తెచ్చిందని కొనియాడారు. టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహ్మద్ గౌస్ కుమార్తెలైన వీరు క్రీడారంగంలో జిల్లాకు మరింత ఖ్యాతి గడించిపెట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, మహ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటిన వైజాగ్ కిట్టి



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వీరుమామ వైజాగ్ కిట్టి అధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తిని పెంపొందించే రీతిలో సాగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్త్రీలు భరత మాత వేషధారణలో, పిల్లలు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో కనిపించడం ఒక గొప్ప అనుభూతిని ఇస్తోందన్నారు. వీరుమామ ఫౌండేషన్ అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో పలువురు విజేతలకు మంత్రి గంటా, వీజేఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు బహుమతులు అందజేశారు.అనంతరం వీరుమామ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మేధాదక్షిణామూర్తికి పంచామృతాభిషేకం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీ శారదాపీఠం వార్షికోత్స వాల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర స్వామి వారి అధ్వర్యంలో మేధాదక్షిణామూర్తి స్వామికి పంచామృతాభిషేకం ఘనంగా నిర్వహించారు. ప్రజల సుఖశాంతులను కాంక్షిస్తూ స్వామి అధ్వర్యంలో చతుర్వేద సంహితాయాగం, ఛండీయాగం, వనదుర్గా, రుద్రహోమం జరిపించారు. అలాగే సృష్టికి సంబంధించిన అంశాలపై పండితులతో చర్చాగోష్ఠి చేపట్టారు. ఈ సందర్భంగా గుంటూరుకు చెందిన రామలింగ సోమయాజులను స్వర్ణ కంకణంతో సత్కరించారు. సంగీత విద్వాంసురాలు శారదాసుబ్రహ్మణ్యంచే కచేరీ నిర్వహించారు. ధర్మాధికారి కామేశ్వర శర్మ అధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

క్రీడలను ప్రోత్సహించాలి

స్వాతీ ప్రమోటర్స్ చైర్మన్ స్వాతీ కృష్ణారెడ్డి



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: మైఖేల్ బాస్కెట్ బాల్ ప్లేయర్స్ అసోసియేషన్, ఏయూ సంయుక్త అధ్వర్యంలో ఆంధ్రాయూనివేర్సిటీ బాస్కెట్ బాల్ గ్రౌండ్స్ ల్ లీగ్ , నాక్ ఔట్ ఫర్ మెన్ -2018 టోర్నమెంట్ శుక్రవారం స్వాతీ ప్రమోటర్స్ చైర్మన్, తెలుగు దేశం నాయకులు స్వాతీ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎదగడానికి ఎంతగానో తోడ్పడతాయనని, అందుకే క్రీడలను, క్రీడాకారులు ను ప్రోత్సహించవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి క్రీడలను ప్రోత్సహిచడంలో తమ సంస్థ ఎప్పుడు ముందువుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వర రావు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ టీఎస్ఆర్ ప్రసాద్, ప్రెసిడెంట్ వీడీబీఏ,మైఖేల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. తారక రామరాజు, వైస్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస్, సెక్రటరీ ఆర్.సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుల్లలపాలెంలో మెగా రక్తదాన శిబిరం



మల్కాపురం, న్యూస్‌లీడర్ : మల్కాపురం జీవీఎంసి 47 వార్డు శ్రీహరిపురం గుల్లలపాలెం క్రీడా మైదానం లో శుక్రవారం పి.వి .ఎస్. హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ 2 వ వార్షికోత్సం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం పి.వి.ఎస్.హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పి.వి.సురేష్ ప్రారంభిదారు.



కేజీహెచ్ పర్యవేక్షణా అధికారి అర్జున్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న డాక్టర్ రాంబాబు



బీజేపీ యువ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆదారి కిశోర్ కుమార్ అధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న స్వచ్ఛభారత్ 348సీడీకి సంబంధించిన పోస్టర్‌ను కేంద్రమంత్రి సుజనా చౌదరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు,ఎంపీ అవంతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

31న కనక మహాలక్ష్మి అమ్మవారి దర్శనం నిలిపివేత



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఈ నెల 31వ తేదీన చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని ఆ రోజు ఉదయం 8గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6గంటల వరకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనం నిలిపివేస్తున్నట్టు ఆలయ ఈఓ ఎస్.జె.మాధవి తెలిపారు. 1వ తేదీ ఉదయం 5గంటలకు సంప్రోక్షణ జరుగుతుందని ఆ తర్వాత భక్తులకు దర్శనభాగ్యం లభిస్తుందని చెప్పారు. ఇదిలావుండగా జాయింట్ కలెక్టర్ సృజన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ డబ్ల్యూ.భాస్కరరావు, ధర్మకర్త దుర్గా ప్రసాద్, ఆలయ సహాయక కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు, పి.రామారావు,ఎస్. సూర్య కుమారి, సూపరింటెండెంట్ ఎస్‌వీవీఎస్ఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

టార్గెట్ బాల్ జాతీయ రిఫరీలుగా విశాఖ క్రీడాకారులు

అభినందించిన కేంద్రమంత్రి సుజనా చౌదరి, మంత్రి గంటా



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : టార్గెట్ బాల్ జాతీయ పోటీల్లో విశేషంగా రాణించిన విశాఖకు చెందిన ఇద్దరు క్రీడాకారులను జాతీయ రిఫరీలుగా నియమిస్తూ ఈ మేరకు జాతీయ అసోషియేషన్ ప్రకటించింది. విశాఖకు చెందిన టార్గెట్ బాల్ క్రీడాకారులు కె. వెంకట రమణ, టి. సందీప్ అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విశేషంగా రాణించి, పలు సందర్భాల్లో కీలక విజయాలను సాధించారు. ఈ మేరకు వీరి సేవలను గుర్తిస్తూ కేంద్ర అసోషియేషన్ వీరిని రిఫరీలుగా నియమిస్తూ ప్రకటించింది. నూతనంగా నియమితులైన రిఫరీలను గురువారం విశాఖలో కేంద్ర మంత్రి సుజనా చౌదరి, రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు ముత్యంశెట్టి శ్రీనివాసరావు తదితరులు అభినందించారు. చిరుప్రాయంలోనే జాతీయ రిఫరీలుగా ఎంపిక కావడం అభినందనీయమని ప్రముఖులు అభినందించారు. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు మరిన్ని విజయాలు సాధించే దిశగా క్రీడాకారులకు శిక్షణనివ్వాలని వారికి సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టార్గెట్ బాల్ రాష్ట్ర అసోషియేషన్ అధ్యక్షులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రెండేళ్లలో ఎ.పి. జట్టు బాలురు, బాలికల జట్లు వరుసగా ఐదు విజయాలు నమోదు చేశాయన్నారు. భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు మరిన్ని విజయాలు సాధించేదిశగా కృషిచేస్తామన్నారు. ఎ.పి. జట్టు అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి, జట్టు చీఫ్ సెలక్టరు సురేష్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయా అంశాలను మంత్రులకు తెలియజేశారు.



69వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా. 4ఇన్నోవా కారులు, 4 ఇటియోస్,2ట్రాక్టర్స్, 65 ఇతర యూనిట్లు 2 కోట్ల17లక్షల విలువతో అస్తుల పంపిణీ జిల్లా కలెక్టర్ వారి చేతులమీదుగా పంపిణీ చేయడమైనది.ఇ డి, కేవీ. అదిత్యలక్ష్మి, ఐఓ,ఎస్.జగన్నదరావు, తహశీల్దార్ ఎల్.గారికివాడు,ఏఇవో.టి రామకోటి,వి. లక్ష్మి నారాయణ, నరిసింగరావ, సిబ్బంది, లబ్ధి దారులు పాల్గొన్నారు.

-న్యూస్ లీడర్,విశాఖపట్నం

పంచాయితీరాజ్‌లో టెండర్లు ఖరారు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: విశాఖజిల్లా పంచాయితీరాజ్ పీఆర్‌ఐ విభాగంలో గురువారం నాలుగు వర్కులకు గాను టెండర్లు ఖరారయ్యాయి. ఈఈ రవిబాబు పర్యవేక్షణలో నిర్వహించిన బాక్సుటెండర్లు నాలుగింటికి మొత్తం 85 దరఖాస్తులు రాగా నలుగురు గుత్తేదార్లు పనులను స్వంతం చేసుకున్నారు.మూడు వర్కులుకు 10లక్షల వర్కుకు 22 దరఖాస్తులు రాగా భీమునిపట్నం మండలం ఎన్‌హెచ్ 16 నుంచి దొరతోట రోడ్ బి సూర్యనారాయణ,ఆనందపురంమండలం సీతంపాలెం పందలపాక సిహెచ్ వెంకటరమణ,పెందుర్తిరోడ్ నుంచి ఎల్‌విపాలెం రోడ్డు అభివృద్ధి పి తిరుపతిరావు దక్కించుకున్నారు.నాల్గవ వర్కు 6.5లక్షలరూపాయిలు పద్మనాభం మండలం పాండ్రంకి గ్రామం బుద్దపార్కు అభివృద్ధికి గాను 19 దరఖాస్తులు రాగా ఎస్ అచ్చిరెడ్డి దక్కించుకున్నారు.షెడ్యూల్ ప్రకారం ఈనెల 11వతేదీన ఈటెండర్లుప్రక్రియ పూర్తిచేయాల్సివున్నప్పటికీ జన్మభూమి కారణంచేత 25సాయింత్రం నాలుగు గంటలకు టెండర్లు బాక్సునుంచి తెరిచారు.నామినేటెడ్ ,సీల్డు,అన్‌లైన్ టెండర్లు మూడు విభాగాలుగా పిఆర్ లో విభజిస్తారు.అయిదులక్షల లోపు వర్కులను నామినేటెడ్ పద్దతిద్వారా మహిళల అభివృద్ధి దృష్ట్యా డ్వాక్రా సంఘాల మహిళలకు పీఆర్‌ఐ ఈఈ కి వర్కులు ఇచ్చే అదికారం వుంది.ఈనిదులద్వారా రిపేర్లు,రంగులు,పుట్టీలు తదితర చిన్నచిన్న పనులు చేసి మహిళలు అభివృద్ధి చెందవచ్చు.ఈవిదానం ద్వారా ఇచ్చేటెండర్లకు పూర్తి అధికారం సంబందిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌దే.రెండోరకం బాక్సుసీల్డు టెండర్లు ఈవిదానంలో 10లక్షల లోపు పనులను ఈటెండర్లు ద్వారా పిలుస్తారు.క్లాస్ 5 గుత్తేదార్లు ఈపనులు చేయుదానికి అర్హత కలదు.వర్కు ఎస్టిమేట్ ప్రకారం తక్కువ కోట్ చేసినవారికి ఈ వర్కు అధికారులు సేన్షన్ చేస్తారు.అన్‌లైన్ టెండర్ విదానం పీఆర్‌ఐ కిందకు రాదు.పీఆర్ ఆర్‌డీ పంచాయితీ రాజ్ కిచెందుతుంది.ఈ విభాగానికి ఈఈగా ప్రభాకర్ విదులు నిర్వర్తిస్తున్నారు.



విజయనగరము జిల్లా పార్వతీపురము జూనియర్ కళాశాల మైదానంలో ITDA వారు ఏర్పాటు చేసిన 69 వ గణతంత్ర దినోత్సవ వేడుకలులో పాల్గొన ITDA P.O లక్ష్మిషా

ఓటు హక్కు వినియోగించుకోండి

జిల్లా రెవిన్యూ అధికారి ఆర్.ఎస్.రాజ్‌కుమార్

విజయనగరం, న్యూస్‌లీడర్:

ఓటరు తన బాధ్యతగా తన ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి అర్.ఎస్.రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 25వ తేదీన జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంగళవారం 2కె రన్ జరిగింది. కోట జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రన్ ను పోలీస్ శిక్షణా కేంద్రం ప్రిన్సిపల్ రాజశిఖామణి .ఎండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ మూడులాంతర్లు, గంటస్తంబం,రైల్వేస్టేషన్ మీదుగా సాగి జిల్లా పరిషత్ చేరుకుంది. కార్యక్రమంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ..ఎన్నికల కమిషన్, జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు కోసం ప్రజలకు అవగాహన కల్పించేదుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానంపై అవగాహన కలిగివుండాలని తెలిపారు. ఇ.వి.ఎం.ద్వారా ఓటుహక్కును ఏవిధంగా వినియోగించుకోవాలో వివరించారు. ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలని, తమ ఓటును విపక్షపాతంగా, నిజాయితీగా సద్వినియోగపర్చుకోవాలని, ఓటు చాలా విలువైందని అన్నారు. ఈ నెల25వ తేదీన కోట జంక్షన్ నుంచిమహారాజా కళాశాల (అటానమస్) వరకూ ర్యాలీగా వెళ్ళి సమావేశం నిర్వహిస్తామని తెలియజేశారు. మంగళవారం నిర్వహించిన ర్యాలీలో విజేతలైన బాలుర విభాగంలోని టి.ఈ శ్వరరావుకు ప్రథమ బహుమతి , వి.సాయిప్రసాద్‌కు ద్వితీయ, జి.హరి తృతీయ బహుమతులు వచ్చాయి. బాలికల విభాగంలో జి.గాయత్రి, వి.మౌనిక, ఎం.మౌనిక వరుసగా ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ఓటర్ల దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. అదేవిధంగా వ్యాసరచన పోటీలలో ముగ్గుల పోటీల్లో విజేతలకు కూడా అదే రోజు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. టి.వేంకటేశ్వరరావు, డి.ఆర్.ఓ. మురళీ, డి.ఆర్.డిఏ.పి.డి.సుబ్బారావు ఎన్నికల సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు



నరసన్నపేట, న్యూస్‌లీడర్: నరసన్నపేట మండల కేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలోను ఘనంగా గణతంత్ర వేడుకులు నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలమంలోను తహశీల్దార్ జెల్లేపల్లి రామారావు ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపిడీవో డా.డి.వి.విధ్యాసాగర్, జాతీయ జెండాను ఎగురువేసారు. అలాగే ప్రభుత్వ, డిగ్రీలలో ప్రిన్సిపాల్ దుర్యోధనరావు, డిఆర్ఎస్,జ్ఞానజ్యోతి పద్మావతి,ఎంఎల్ఆర్ నాయుడు డిగ్రీ కళాశాలలో కొల్లి రామూర్తి, సిహెచ్ క్రిష్ణారావు, మెండదాసునాయుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చక్రవర్తుల వెంకటరావు, జిల్లాపరిషిత్ బోర్డు పాఠశాలలో ఎన్ నిర్మలదేవి బాలికల ఉన్నత పాఠశాలలో ఉమాకుమారి జండా ఎగురవేసారు. తాహాశీల్దార్ కార్యాలయం, ఎంపిడీవో కార్యాలయంవద్ద ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతు నేటికి 69వ ఘనతంత్ర వేడుకులు జరుపుకుంటున్నమంటె కేవలం పలువురు ఉద్యమకారులు ప్రతిఫలం అని అన్నారు.ఆ ప్రతి ఫలాలు ప్రజలకు చేరువు అయ్యాలన నేటి పాలకులు ద్వార అందుతున్నాయని తెలిపారు. ఈ దేశంలో పేదరిక నిర్మూలనకు ఎల్లవేలల కృషి చేసిన నాయుకయులను గుర్తి చేసుకోవాలని రమణమూర్తి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి శిమ్మ పార్వతమ్మ, జడ్పీటీసి చింతు శకుంతల,మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, సర్పంచ్ గొద్దు చిట్టిబాబు. మాజి జడ్పీటీసి సభ్యులు రోణంకి క్రిష్ణంనాయుడు,పీసక్రిష్ణ,తదిదరలు పాల్గోన్నారు.

మైనారిటీ నిరుద్యోగ యువతకు వృత్తివిద్యా శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గ ఆర్థిక సంస్థ మైనారిటీ నిరుద్యోగులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణా కార్యక్రమాల ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుటకు పూనుకొనుట జరిగింది. ఈ సంస్థ ద్వారా మైనారిటీ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు మెరుగు పర్చుకొనడమే కాకుండా వారి యొక్క ఆర్థిక వికాసానికి తోడ్పడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం జిల్లాలోని అర్హత కల్గిన మైనారిటీ యువత (అనగా కేవలం ముస్లిములు, బౌద్ధులు, సిక్కులు, పార్సీకులు, జైనులు)కు కింద ఉదహరించిన కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షణా కాలములో రూ.500-00 స్టైఫండ్ కూడా ఇవ్వబడును. అభ్యర్థులు తమ బయోడేటాను దరఖాస్తు రూపంలో తయారు చేసి, కులధృవీకరణ పత్రం , తెలుపు రేషన్ కార్డు నఖలు, ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలకు 1,50,000-00 వరకు, పట్టణ ప్రాంతం వారికి 2,00,000-00 మించరాదు), అభ్యర్థి ఆధార్ కార్డు, కోర్సుకు సరిపడ విద్యారతల నఖలు జతచేసి "ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆర్.డి.ఓ. ఆఫీసు ప్రక్కన, కలెక్టరు ఆఫీసు, మహారాణీపేట, విశాఖపట్నం-530002 ఫోన్ నెంబర్:0891-2502271" ఫిబ్రవరి నెల 2వ తేదీ శనివారం సాయంత్రం 5గం.ల లోపు వ్యకిగతంగా గాని, పోస్టులోగాని పంపవలెను.

ఎవియన్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మిసస్ ఏవీఎస్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. ప్రకాశ్ విద్యార్థులనుద్దేశించి, కుల,మత, వర్గ, ప్రాంత, భాషాపరమైన పక్షపాతం లేకుండా నిర్భయంగా స్వేచ్ఛగా ఎన్నికలలో పాల్గొని, ఓటు వేసినప్పుడు మాత్రమే సుపరిపాలను ఇచ్చే ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలియ జేశారు. ఎస్. రామకృష్ణ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో డాక్టర్ సీహెచ్ మధుసూదన్, ఎస్. కృష్ణవేణి, డాక్టర్ రామ కృష్ణ, డాక్టర్ శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు



గాజువాక, న్యూస్‌లీడర్: స్థానిక చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఓటర్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంటు జి. విజయలక్ష్మి ఓటు ఆవశ్యకత దాని ప్రయోజనాలను గూరించి వివరించారు. అనంతరం విద్యార్థినులు మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. చంద్రమహాలక్ష్మీ, డీన్ నరసింహం, డైరెక్టర్ కృష్ణకుమారి, జె. రాధ, వై.వి.ఎస్ లక్ష్మి, నివేదిత తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఆర్.జి.ఆర్.కు బంగారుపతకాలు

విజయనగరం, న్యూస్‌లీడర్:

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతికవిశ్వవిద్యాలయం 2018 స్నాతకోత్సవం సందర్భంగా ఈనెల 23వ తేదీన కాకినాడలో జరిగిన సమావేశంలో విజయనగరం ఎం.ఆర్.జి.ఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ (అటానమస్) కు అయిదు బంగారుపతకాలు లభించాయి. ఈ మేరకు కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో బుధవారం ఉదయం కళాశాల నిర్వాహకులు మాట్లాడుతూ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 262 కళాశాలలు ఉండగా మహారాజా విజయరామ్ గజపతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకుఎనిమిది బంగారు పతకాలు వచ్చాయని తెలిపారు. దూబ మౌనిక (సివిల్ ఇంజినీర్)లో 94.30శాతం, సందీప్ ముఖర్జీ కెమికల్ ఇంజనీరింగ్‌లో 87.24 శాతం, నందిళ్ళ సౌజన్య ఇ.ఇ.ఇలో 90.8 శాతం, గంధిరామలక్ష్మిఇ.ఇ.ఇలో 89.11 శాతం, ఇ.విష్ణుప్రియ కెమికల్ ఇంజనీరింగ్‌లో 85.58 శాతం వచ్చి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు గెలచుకున్నారు.రాష్ట్ర మానవ వనరుల మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పతకాలను అందుకున్నారని తెలియజేశారు. తీ స్నాతకోత్సవంలో జె.ఎన్.టి.యు ఉపకులపతి వి.ఎస్.ఎస్.కుమార్, ముఖ్యఅతిధిగా బి.వి.ఆర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారని తెలియజేశారు. కాగా విలేకరుల సమావేశంలో ఎం.ఆర్.జి.ఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.ఎం.సి.శేఖర్, డాక్టర్ సునీల్ ప్రకాష్,(డి.ఇ.ఏ.ఎన్), డాక్టర్ రమణారెడ్డి (హెచ్.ఓ.ఇ.సి.ఇ.)డాక్టర సాహూ (హెచ్.ఓ.ఇ.ఇ.ఇ) డాక్టర్ మార్కండేయుల హెచ్.ఓ.డి.సివిల్ పాల్గొన్నారు.

ఈ నెల 27,28 తేదీల్లో జాబ్ మేళా

డి.ఆర్.డిఏ.పి.డి.సుబ్బారావు

విజయనగరం, న్యూస్‌లీడర్:

స్థానిక చింతలవలస ఎం.ఆర్.జి.ఆర్ కళాశాల ప్రాంగణంలోఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ.పి.ఎస్.ఎస్.సి.డి.) అధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని డి.ఆర్.డిఏ.పి.డి.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు 3,685 మందికి, రెండవరోజు 1484 మందికి ఎంపిక జరుగుతుందని తెలిపారు. సుమారు 57 స్థానిక, బహుళ జాతి కంపెనీలు దీనిలో పాల్గొని ఎంపిక చేస్తాయన్నారు.టెన్త్, ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పి.జి.ఎం.బి.ఏ, ఎం.సి.ఏ, బి. టెక్ అర్హతలు కలిగిన విద్యర్థులు ఈ ఎంపికలో పాల్గొనవచ్చునని వివరించారు. అపోలో ఫార్మసి, అపోలో ఆసుపత్రి, హిటారోఫార్మసి, హిటారో డ్రగ్స్, మెడీప్లస్, ఐజీఎస్, హెచ్‌డిఎఫ్‌సి, ఎక్స్‌ఐఎస్ సెక్యూరిటీ తదితర ఉద్యోగాలకు ఎంపికజరుగుతందని ఆయన తెలియజేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ ఎంపిక జరుగుతున్నాదని గత ఏదాది 3,552మందికి ఇలా ఎంపిక ద్వారానే ఉద్యోగ నియామకాలు జరిగాయని సుబ్బారావు తెలిపారు. ఇతర వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం
శనివారం 27-1-2018

మార్చి మొదటివారంలో బడ్జెట్ సమావేశాలు

శాసనసభ ప్రాంగణంలో జెండా ఆవిష్కరించిన స్పీకర్ కోడెల



అమరావతి:

మార్చి మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ భవనంపై జాతీయజెండాను స్పీకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం ఉగ్రవాదంతో పాటు అనేక సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. కులాలు, మతాలకు అతీతంగా 130 కోట్ల మంది భారతీయులు అందరూ ఏకతాటి పైకి రావాలని.. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం కూడా అనేక సవాళ్లను ఎదు ర్కొంటోందని.. సవాళ్లను అధిగమించి అభివృద్ధి వైపు అడుగులు వేస్తోం దన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తు న్నారన్నారు. మరోవైపు శాసనమండలి ఆవరణలో చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ జాతీయ జెండా ఎగురవేసారు.

ఆస్పత్రిలో ఘోరం.. పెద్ద సంఖ్యలో రోగుల మృతి



మిర్యాంగ్ :

దక్షిణకొరియాలోని ఓ ఆస్పత్రిలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో సుమారు 40 మంది రోగులు మృతిచెందారు. ప్రఖ్యాత మిర్యాంగ్ నగరంలోని సెజాంగ్ ఆస్పత్రిలో శుక్రవారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఆస్పత్రి ఎమర్జెన్సీ వార్డులో చెలరేగిన మంటలు.. నిమిషాల్లోనే ఆరంతస్తుల భవనాన్ని బూడిద చేశాయి. "ఈ ఘటనలో 40 మంది చనిపోగా, మరో 60 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో 16 మంది పరిస్థితి విషమంగా ఉంది' అని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో సుమారు 200 మంది రోగులు ఆస్పత్రిలో ఉన్నారు.

అందరినీ కాపాడలేకపోయాం.. : "రెండో అంతస్తులోని ఎమర్జెన్సీ వార్డులో మంటలు రావడం చూశాం. మరుక్షణంలో ఫైర్ అలారం మోగింది. అక్కడి రోగుల్ని వడివడిగా బయటికి తీసుకొచ్చేప్రయత్నం చేశాం. అంతలోనే మంటలు పై అంతస్తులకు వ్యాపించాయి. ఎటు చూసినా దట్టమైన పొగ.. ఊపిరాడని పరిస్థితి. ఎలాగోలా 100 మందిని సురక్షితంగా బయటికి తీసుకొచ్చాం. మంటలు పెరిగిపోవడంతో అందరినీ కాపాడలేకపోయాం" అని ప్రత్యక్షసాక్షులు చెప్పారు. సెజాంగ్ నుంచి బయటికి తీసుకొచ్చిన రోగులను సమీపంలోని ఇతర ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

అధ్యక్షుడి ఎమర్జెన్సీ మీటింగ్ : సెజాంగ్ ఆస్పత్రిలో ఘోర ప్రమాద ఘటనపై ఉత్తరకొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్ విచారం వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే.. అందుబాటులో ఉన్న అధికారులతో ఎమర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు. సహాయకార్యక్రమాలు ముమ్మరం చేయాలని ఆదేశించారు.

2008 నాటి సబ్‌వేస్టేషన్ అగ్నిప్రమాదం తర్వాత దక్షిణ కొరి యాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదం సెజాం గ్ ఆస్పత్రిదే కావడం గమనార్హం. నాటి సబ్‌వే ప్రమాదంలో 192 మంది ప్రాణాలు కోల్పోయారు.

బడ్జెట్‌తో రైల్వే జోన్‌కు సంబంధం లేదు

కేంద్ర మంత్రి సుజనా చౌదరి



విశాఖపట్నం:

ప్రత్యేక రైల్వే జోన్ మనుగడ సాధ్యపడదని ఇప్పటి వరకు ఉన్న కమిటీల నివేదికలు తేల్చి చెప్పాయని కేంద్ర మంత్రి సుజనాచౌదరి అన్నారు. విశాఖ రైల్వే జోన్ కి ఈ బడ్జెట్ ముందైనా మోక్షం కలిగే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. బడ్జెట్ తో జోన్ కి సంబంధం లేదన్నారు. 99 శాతం జోన్ వస్తుందనే ఆశిస్తున్నామని, ఈ విషయమై కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక సంస్థల శాఖల ఏర్పాటుకు స్థలం, భవనాలు ఎక్కడ లభ్యత ఉందన్నది రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామని మంత్రి తెలిపారు.

టీ90, బ్రహ్మోస్, ఆకాశ్.. రాజ్‌పథ్‌లో సైనిక సత్తా



న్యూఢిల్లీ:

రాజ్‌పథ్‌లో భారత్ తన సైనిక సత్తాను చాటింది. రిపబ్లిక్ డే పరేడ్‌లో ట్యాంకర్లు, మిస్సైళ్లు ఆకట్టుకున్నాయి. రక్షణ శాఖ ఆయుధాలతో సైనికులు షో చేశారు. మూడు టీ-90 ట్యాంకర్లను ప్రదర్శించారు. రెండు బ్రహ్మోస్ మిస్సైళ్లు, రెండు ఆకాశ్ మిస్సైళ్లను కూడా పరేడ్‌లో ప్రదర్శించారు. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన అశ్విని రాడార్‌ను కూడా ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. అశ్విని రాడార్‌ను డీఆర్‌డీవో స్వదేశీ టెక్నాలజీతో తయారు చేసింది. త్రివిధ దళాల సుప్రీమ్ కమాండర్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్.. భారత సైనిక సత్తాను ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రధాని మోదీతో పాటు ఆసియాన్ దేశాల నేతలు కూడా ఆర్మీ పరేడ్‌ను వీక్షించారు. భారత ఆర్మీకి చెందిన పంజాబ్ రెజిమెంట్ మొదట మార్చింగ్ చేసింది. గతంలో బాంబే ఆర్మీలో ఉన్న ద గ్రెనేడర్స్ కూడా పరేడ్‌లో పాల్గొన్నారు. సర్వత్ర శక్తిశాలి అన్న నినాదాంతో గ్రెనేడర్స్ పరేడ్ చేశారు.

కల్లుపై 'సుప్రీం'లో ఆసక్తికర వాదనలు



న్యూఢిల్లీ :

కల్లుపై సుప్రీం కోర్టులో ఆసక్తికర వాదనలు జరిగాయి. ఔషధ పోషక విలువలు కలిగిన విటమిన్ పానీయమంటూ కేరళ ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించింది.

సాధికారిక కమిటీ ఆదేశాలతో జాతీయ, రాష్ట్ర రహదారులకు 500 మీటర్ల లోపు మద్యం అమ్మకాలను నిషేధించాలంటూ గతంలో సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రభావంతో కేరళ వ్యాప్తంగా 520 కల్లు దుకాణాలు మూతపడగా.. 3వేల మందికి పైగా కల్లుగీత కార్మికులు రోడ్డున పడ్డారు. దీంతో కేరళ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ప్రభుత్వానికి సూచించింది. దీనికి స్పందించిన కేరళ ప్రభుత్వం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. అఫిడవిట్‌లో అంశాలు.. "కేరళ ఔషధ గుణాలున్న పానీయం. అంతేగానీ అది మద్యం కిందకు కాదు. కేరళ సాంప్రదాయక భోజనాల్లో కల్లుకు చాలా ప్రాముఖ్యత ఉంది. కల్లు ఓ యాంటి-బయోటిక్ అన్న విషయం శాస్త్రీయంగా కూడా నిరూపితమైంది. కేన్సర్ వ్యాధికి మూలమైన ఓటీఎస్-2(%ంబెరీ%-2) కణాలను నిర్మూలించే గుణం కల్లులోని చఖరోమైసెస్ అనే సూక్ష్మజీవికి ఉంటుంది. రక్త ప్రసరణ వ్యవస్థలో కూడా కల్లు కీలకపాత్ర వహిస్తుంది" అని పేర్కొంది.

కేరళలో కార్మికుల శాతం అధికమన్న ప్రభుత్వం.. వారికి కల్లు ద్వారానే ఆరోగ్యమని తెలిపింది. ఇక మద్యపాన నిషేధం విధించబడిన సమయంలో కూడా.. కల్లుపై నిషేధం విధించని విషయాన్ని అఫిడవిట్‌లో ప్రస్తావించింది. దీనిద్వారా హాని జరుగుతుందన్న వాదనలో ఎలాంటి వాస్తవం లేదని..

అయితే కల్తీ కల్లు విష యంలోనే ప్రభుత్వాలు కఠినంగా వ్యవ హరించాల్సిన అవసరం ఉంటుంది అని కేరళ ప్రభుత్వం పేర్కొంది.

అయితే 'కల్లు మద్యం కేటగిరీలోకి రాదని చెబుతున్నప్పుడు.. కేరళ అబ్కారీ యాక్ట్‌లో దానిని ఎందుకు పొందుపరిచారు" అంటూ... చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం కేరళ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

ఇదే అంశంపై కేరళ ప్రభుత్వం గత కొన్నేళ్లుగా పరిశీలనలు జరు పుతున్న విషయాన్ని కేరళ తరపు న్యాయవాది తెలపటంతో.. కోర్టు తదుపరి వాదనను ఫిబ్రవరి 16కు వాయిదా వేసింది.

జాతీయ జెండాను ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్



హైదరాబాద్:

జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడు కలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను జన సేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా జనసేన కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణలో "ఛలో రే ఛలో" పేరుతో పవన్ పర్య టించిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో కరీం నగర్, పెద్దపల్లి, ఖమ్మం జిల్లాల జనసేన కార్యకర్తలతో సమావేశమయ్యారు. బుధవారం ఖమ్మంలోని ఎంబీ గార్డెన్స్‌లో జరిగిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన ప్రసంగించారు. 'జై తెలంగాణ.. నాకు పునర్జ న్మనిచ్చిన తెలంగాణ నేలతల్లికి ప్రణామాలు.. కొం డగట్టు అంజేయుడి దగ్గర నుంచి భద్రాచలం రామ భద్రుడు వరకు తీసుకువచ్చిన ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల కార్యకర్తలందరికీ నా నమస్కారాలు' అంటూ పవన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

అధిష్ఠానం ఆదేశిస్తే పోటీచేస్తా: విజయశాంతి



హైదరాబాద్:

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషిచేస్తానని సినీనటి, మాజీ ఎంపీ విజయశాంతి అన్నారు. పార్టీలో కీలకంగా పని చేయాలని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. దక్షిణాదిన అవసరమైన రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారానికి సిద్ధమని ప్రకటించారు. ఎన్నికల్లో పోటీ చేసే విషయంపై ఇంకా ఆలోచించలేదన్నారు. అయితే, తమ పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే మాత్రం పోటీచేస్తానని రాములమ్మ స్పష్టంచేశారు. గత ఎన్నికల తర్వాత అనారోగ్యం వల్ల క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నట్లు చెప్పారు.

సభ్యుల మాటల నమోదు సరిగా లేదు



అమరావతి, న్యూస్‌లీడర్:

"చట్టసభల్లో సభ్యులు మాటలు పత్రికల్లో వేరేగా వస్తున్నాయి.. దీంతో రికార్డులు పరి శీలిస్తే సరిగ్గా నమోదు కావడంలేదు. రికా ర్డులు చక్కగా నమోదు జరగాలి..నిర్వహణ జరగాల"ని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి కో డెల శివప్రసాదరావు అన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయం ఆవరణలో ఉన్న అసెంబ్లీలో స్పీకర్ గణతంత్ర వేడుకల్లో పా ల్గొని జెండావందనం చేశారు. అనంతరం అసెంబ్లీ కమ్యూనిటీ హాలులో ఆయన పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. చట్టసభలు చేసే నిర్ణయాల ద్వారానే రాష్ట్ర దశ, దిశ మారుతుందని, తద్వారా రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర చట్టసభలదేనని ఆంధ్రప్రదేశ్ శాస నసభాపతి కోడెల శివప్రసాదరావు అన్నారు. ప్రజల గళాన్ని వినిపించే చట్ట సభలలో సమర్థవంతంగా పనిచేస్తూ పురోగతివైపు పయ నించాలని ఆయన సూచించారు. సమష్టి కృ షి, ఐక్యమత్యంతోనే మార్పు వస్తుందని స్పీకర్ చెప్పారు. పద్ధతి లేకుండా చేసిన రాష్ట్ర విభజన ద్వారా ఆంధ్రప్రదేశ్ అన్యాయం జరిగిం దని బాధపడేకన్నా కష్టించి పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ నవ్యాంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి పునరంకితమవుదామని స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు పిలుపునిచ్చారు. చట్ట సభలు సజావుగా పనిచేస్తేనే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుందని స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేవి చట్టసభలన్నారు. ప్రజాప్రతినిధులు తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి చట్ట సభలను వేదికగా చేసుకుంటారన్నారు. పాలన సవ్యంగా సాగాలంటే ఉద్యోగుల సహ కారం ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర విభజన అసంపూర్తిగా జరిగిందన్నారు. చట్టసభలు ఎంత ముఖ్యమో దాంట్లో పనిచేసే ఉద్యోగుల సంక్షేమం కూడా ప్రభుత్వానికి అంతేముఖ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు శక్తివంతులు, మేధావులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. విదేశాలల్లో ఎక్కడ చూ సినా ఉన్నతస్థాయిలో పనిచేస్తున్నది అం ధ్రులేనని గుర్తుచేశారు. ఆంధ్ర అసెంబ్లీకి సం బంధించిన కొన్ని ఆస్తులు ఇంకా హైద రాబాద్‌లోనే ఉన్నాయన్నారు. లైబ్రరీ రావాల్సి ఉందన్నారు. 60 శాతం మంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. త్వరలో అసెంబ్లీ, శాసనమండలి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడంతో పాటు ఉద్యోగాల భర్తీ కూడా చేస్తామని స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలి పారు. విధుల నిర్వహణలో ఉద్యోగులకు అ న్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. త్వరలో కొత్త భవనం నిర్మించనున్నారన్నారు. ఆ భవనం అందుబాటులోకి వస్తే ఉద్యోగులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందన్నారు. ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీలో ఉద్యోగుల పిల్ల లకు ప్రాధాన్యమిస్తామని స్పీకర్ హామీ ఇచ్చా రు. స్వాతంత్ర్యమొచ్చి దేశానికి 71 ఏళ్ల కావస్తోందన్నారు. అభివ ృద్ధి పరంగా భారతదేశం దూసుకుపోతోందన్నారు. త్వరలో అభివ ృద్ధి చెందిన దేశంగా ఇండియా అవతరించడం ఖాయమన్నారు. ఇందుకు దేశ ప్రజలంతా ఐక్యం గా కష్టపడి పనిచేయాలన్నారు. దీని వల్ల రాష్ట్ర విభజనలోఅన్యాయం జరిగిందనే భావన రాష్ట్ర ప్రజల్లో నెలకొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కష్టించే గుణం ఉందన్నారు. త్వరలోనే ఏపీ అభివృద్ధి పథంలో దూసుకో వడం ఖాయమన్నారు. విదేశాల్లో ఉన్న ఆం ధ్రులు కూడా కష్టపడుతూ, రాష్ట్రానికి, దేశా నికి పేరు తెస్తు న్నారన్నారు. అనంతరం ఉద్యో గులకు హెల్త్ కార్డులను శాసనమండలి చైర్మన్ ఎన్.ఎం.డి.ఫరూక్, శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అందజేశారు.

సేవకు గుర్తింపు



జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 298 మంది అధికారులు, ఉద్యోగులకు 69వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం పోలీస్ బ్యారెక్స్ మైదానంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఉత్తమ సేవా ప్రశంస పత్రాలు అందజేశారు.



ప్రదర్శనలో ట్రాక్టరు ఎక్కిన కలెక్టరు



ఐఅండ్‌పిఆర్ సూపర్‌రెండెంటంట్ కన్నమ్మ అవార్డు ఇస్తున్న కలెక్టరు



సత్యనందనకు అవార్డు ఇస్తున్న కలెక్టరు




అవార్డు అందుకున్న సిఐ ధనుంజనాయుడ



వ్యవసాయ శాఖ స్టాల్ తిలికిస్తున్న కలెక్టరు



ఎస్‌సి కార్పొరేషన్ ఈడీ మహాలక్ష్మీ





పోలీసు అధికారులు శ్రీనివాసు, లక్ష్మణమూర్తి, ఎస్‌ఐలకు అవార్డు అందజేస్తు కలెక్టరు





ఎస్‌ఐలు కొండల రావు వెంకటరావులకు అవార్డు అందజేస్తున్న కలెక్టరు

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శనివారం 27-1-2018

అంబులెన్స్ కోసం చైతు ఆగ్రహం

అక్కినేని నాగ చైతన్యకు రోడ్డు కష్టాలు ఎదురవుతున్నాయి. బిజీగా ఉండే ఓ రోడ్డులో ఇరుక్కుపోవడంతో.. నానా తంటాలు పడాల్సి వస్తోంది. ఆ ట్రాఫిక్ ను క్లియర్ చేయడానికి ఎంతో వ్యయ ప్రయాసలకు ఒనర్చాల్సి వచ్చింది. ఈ సమయంలో ఎంతో విసుగు వచ్చేయడంతో.. అక్కడున్న జనాలు అందరిపై కస్సుబుస్సులాడేసి క్లాసులు పీకేస్తున్నాడు. ఇదంతా ఓ అంబులెన్స్ కు దారి ఇవ్వడం కోసం చెప్పుకోవాల్సిన విషయం. అక్కినేని హీరో ఇలా ఎందుకు చేస్తున్నాడని అనుకోవచ్చు కానీ.. ఇదేమీ వాస్తవం కాదు లెండి. ఓ సినిమాలోని సన్నివేశం. ఇంకా షూటింగ్ కూడా చేయని సీన్ అది.



మూడేళ్ల బంధానికి 30 ఏళ్లు

కాకినాడలో ఎన్‌వీపీ పూర్వ న్యాయ విద్యార్థుల అపూర్వ కలయిక



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది టి.మాధవరెడ్డి, చిత్రంలో ఎన్‌వీపీ 83-87 బ్యాచ్ విద్యార్థులు

కాకినాడ,న్యూస్‌లీడర్:

వాళ్లంతా ముప్పై ఏళ్ల క్రితం నాటి న్యాయ విద్యార్థులు. విశాఖ మహానగరంలోని న్యాయవిద్యా పరిషత్ (ఎన్‌వీపీ)లో 1983-87మధ్య కాలంలో లా చదివారు. ఆ మూడేళ్ల కాలంలో వారి మధ్య పెనవేసుకున్న ఆత్మీయ బంధానికి ఇది 30వ పుట్టిన రోజు. ఆ నాడు వాళ్ల మధ్య పెనవేసుకున్న స్నేహ సంబంధం నేటికీ అంతే పదిలంగా ఉంది. అ'పూర్వ'మైన వారి ఆత్మీయ కలయికకు ఈ సారి కాకినాడ వేదికయ్యింది. అక్కడ గల రోటరీ క్లబ్ హాలులో గురువారం పూర్వపు న్యాయ విద్యార్థులంతా కలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలు, సరదాలు, యవ్వనపు చిలిపిచేష్టలు అన్నింటినీ తనివితీరా నెమరవేసుకున్నారు. న్యాయవాద పట్టా పొంది, నేడు వేర్వేరు విభాగాల్లో రాణిస్తున్న ఆ మిత్ర గణం వారివారి వృత్తులు, ప్రవృత్తులపై శ్రద్ధగా చర్చించుకుంది. ఒకరి కుశలం ఇంకొకరు తెలుసుకుంటూ..అవసరమైతే నెనున్నాననే బరోసానిచ్చేలా ఆద్యంతం ఆప్యాయంగా గడిపారు. సీనియర్ న్యాయవాది మాధవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి లీడర్ దిన పత్రిక సంపాదకులు వీవీ రమణమూర్తి ఆహ్వానితులుగా వ్యవహరించారు. ప్రముఖ న్యాయవాదులు రంగ ప్రసాద్ శర్మ, నానాజీ, పాత్రుడు, నాగార్జున బాబు, విజయలక్ష్మి, పద్మనాభం తదితరులు వేదికపై తమ అనుభూతులను వ్యక్త పరిచారు





పోదాం పద గౌరమ్మ జాతరకు...



27న గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవం

- భారీ స్టేజ్ ప్రోగ్రాంలు, విద్యుద్దీపాలంకరణ
- ఘనంగా జరగనున్న సారె ఊరేగింపు



అనకాపల్లి,జనవరి 26 (న్యూస్‌లీడర్) : 133సంవత్సరాలు సుదీర్ఘ చరిత్ర కలిగి, అనకాపల్లి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవానికి విశేష ఏర్పాట్లు జరుగుతున్నాయి. వంద సంవత్సరాలకు పైబడి ఇక్కడి గౌరీ పరమేశ్వరులకు ఏటా ఘనమైన ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రారంభంలో ఒక చిన్న ఆలయంలో గౌరీపరమేశ్వరులను ఆరాధించడంతో ఆరంభమైన ఈ ఆనవాయితీ ప్రతి ఏడాది ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ప్రగతిని సాధిస్తూ నేడు ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే పేరెన్నికగన్న ఉత్సవాల్లో ఒకటిగా ఖ్యాతి గడించింది. కొణతాల వంశీయులు నేతృత్వం వహించే ఈ ఉత్సవానికి కులమతవర్గ విబేధాలు లేకుండా ప్రజలందరూ సమాన రీతిన సహాయ సహకారాలు అందిస్తారు. ఉత్సవంలో భాగంగానే కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ ఏడాది సారె ఊరేగింపు కార్యక్రమం జరగనుంది. శనివారం తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తుల తాకిడి మొదలవుతుంది. ప్రజా ప్రతినిధులందరూ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు.ఉత్సవంలో భాగంగానే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా జానపద కళా ప్రదర్శనలు కూడా ఉంటాయి. గత కొద్ది సంవత్సరాల వరకు ప్రముఖ వర్తకులు స్వర్గీయులు కొణతాల మనోహరనాయుడు ఆధ్వర్యంలో ఈ ఉత్సవం జరిగేది. ఆయన పరమపదించిన తదుపరి అతని కుమారుడు కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు సారథ్య బాధ్యతలు స్వీకరించి వర్తక ప్రముఖులు, పట్టణ ప్రముఖుల సహాయ సహకారాలతో ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. . ఈ ఉత్సవానికి అనకాపల్లి, విశాఖ గ్రామీణ జిల్లాతో పాటుగా శ్రీకాకుళం, విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూడా ప్రజలు తరలివస్తారు. ఆహూతులను రంజింపజేసేందుకు గాను ఉత్సవ కమిటీ పెద్ద సంఖ్యలో స్టేజి ప్రోగ్రాంలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా పార్కు సెంటరు వద్ద స్వింగ్‌జర డ్యాన్స్ షో, కొణతాల కాలేజి వద్ద సిటీమార్ సిటీమార్ డాన్స్ నైట్, కొణతాల లక్ష్మీనారాయణగారి ఇంటి వద్ద ఏ పిల్లగాడ, రింగురోడ్డు వద్ద బయటకు వచ్చిచూస్తే టైమో డాన్స్‌షో, కొణతాల సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద అమ్మకుట్టి అమ్మకుట్టి డాన్స్, విజ్ఞాన సమితి వద్ద మామా ఏక్ పెగ్‌లా, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఏడు నేలవేషాలు, 45 స్టేజి ప్రోగ్రామ్స్, మూడు ఎడ్లబళ్ల వేషములు తదితర భారీ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. అర్ధరాత్రి 12 గంటలకు కీర్తిశేషులు మందుగుండు సీతారామయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు భారీ మందుగుండు విన్యాసాలు, కళ్లు మిరుగొట్లుగొలిపే విధంగా మందుగుండు వెలిగించనున్నారు. బాకుబస్టరే.. బ్లాకుబస్టరే,పల్లపు వీధి వద్ద అమ్ముడు లెట్స్‌డు కుమ్ముడు,చిన నాలుగురోడ్ల జంక్షన్ వద్ద వెన్నెల ఆర్కెస్ట్రా, గవరపాలెం కరెంటు ఆఫీసు వద్ద,స్మైల్ డ్యాన్స్‌షో,బుద్ద ప్రకాశరావు గారి వీధిలో రత్తాలు-రత్తాలు,అమ్ములు గారి ఇంటి వద్ద బభ్రువాహన బుర్రకథ,కొణతాల చిన్నయ్యగారి వీధిలో డ్యాన్స్..డ్యాన్స్, కొణతాల జగ్గారావు గారి గోడౌన్ వద్ద అందరివాడే మా గోవిందుడు డ్యాన్స్‌షో,కొణతాల మనోహరనాయుడు గారి ఇంటి వద్ద యూనిక్ డ్యాన్స్‌షో,సంతోషి మాత ఆలయం వద్ద డ్యాన్స్ మస్తీ, కొణతాల మల్లునాయుడు గారి వీధి వద్ద గున్న..గున్న..మామిడి,పార్కురోడ్డు మనోహరనాయుడు గారి విగ్రహం వద్ద పారంగధీర బుర్రకథ, కాండ్రేగుల తాతారావు గారి ఇంటి వద్ద రేలారే రేలా,డైమండ్ కాన్వెంట్ రోడ్డులో భలేభలే మగాడివోయ్ డ్యాన్స్ ప్రోగ్రాం, కీర్తిశేషులు కొణతాల శివ రామయ్యగారి ఇంటి వద్ద గుడిలోన నాస్వామి,సూరిబాబు సైకిల్ షాపు వద్ద మెగామెగా మెగా మీటర్,దాడి భోగలింగం నాయుడు స్కూలు వద్ద జనతా డ్యాన్స్ షో,రింగురోడ్డు వినాయకుడి గుడి వద్ద శ్రీ కృష్ణ సత్య బుర్రకథ,సుంకరమెట్ట జంక్షన్ వద్ద డూప్స్,శ్రీ సత్తమ్మతల్లి గుడి వద్ద బొబ్బిలి యుద్ధం బుర్రకథ,అంబేద్కర్ విగ్రహం వద్ద పల్నాటి యుద్ధం,చినరామస్వామి కోవెల వద్ద పటాస్,వాలీబాల్ కోర్టు వద్ద సన్ & నోట్ల డ్యాన్స్ షో,కొణతాల చంద్రశేఖర్ రైస్ మిల్లు వద్ద ఫస్ట్ టైం ఇక్కడికి వచ్చిచూడండి,పెదరామస్వామి కోవెల వద్ద డ్యాన్స్ నైట్ వంటి పలు ప్రదర్శనలతో పాటుగా నేలవేషాలు,బండి వేషాలు,తప్పిటగుళ్ళు, సాముగరిడీలు, భారీ బాణ సంచా ఉంటుంది.ఉత్సవానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు, కొణతాల మురళీకృష్ణ, పీవీ రమణ, పీలా శ్రీనివాసరావు, కొణతాల శ్రీనివాసరావు, దాడి కృష్ణ, మద్దాల శంకర్రావు, సూరిశెట్టి నరసింగరావు (పైసా), తదితరులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

భారీ బందోబస్తు ఏర్పాట్లు....

గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని పురస్కరించుకొని భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు పట్టణ సీఐ ఎస్. విద్యాసాగర్ అన్నారు. డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు 60 మంది, ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు 200 మందిని ఉత్సవ సందర్భంగా డిఎస్పీ కేవీ రమణ ఆదేశాల మేరకు నియమించినట్లు ఆయన తెలిపారు.



డీజీపీని కలిసిన సాంబశివరావు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలిసు ఎమ్. మాలకొండయ్యకు ఏపీ రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య అధ్యక్షుడు సాంబశివరావు శుభకాంక్షలు తెలిపారు. మంగళగిరిలోని డీజీపీ కార్యలయంలో ఆయనను కలిసి పుష్పగుత్యాన్ని అందజేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా విశాఖపట్నం, విజయవాడల్లోని చాంబర్ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించాలని సాంబశివరావు డీజీపీని కోరారు. అందుకు డీజీపీ అంగీకరించినట్లు శాంబశివరావు తెలిపారు. - న్యూస్‌లీడర్, డాబాగార్డెన్స్





విశాఖ ఇగ్నో రీజనల్ సెంటర్‌లోగణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. సంస్థ రీజనల్ డైరెక్టర్ ఎస్. రాజారావు పతాకావిష్కరణ చేసిన అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. స్వార్థం లేకుండా దేశానికిసేవలందించాలని ఈ సందర్బంగా ఆయన పిలుపునిచ్చారు.
- న్యూస్‌లీడర్ ,విశాఖపట్నం

స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆ సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతి కృష్ణా రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండీ రమేష్ రెడ్డి, ఈడీ సురేష్ రెడ్డి, డైరెక్టర్ రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.ఎస్.ఎన్.రాజు, ఉపాధ్యక్షులు ఎం.బి.ఎన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- న్యూస్‌లీడర్, విశాఖపట్నం



సన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ టూరిజం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి యువత నుంచి స్వచ్ఛందంగా స్పందన లభించింది. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ శ్రీకాంత్ జాస్తి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రక్తం కొరత తీవ్రంగా ఉన్నందున రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ ఆశాజాస్తి మాట్లాడుతూ రక్తదానంపై విద్యార్థుల్లో అవగాహన తీసుకొచ్చేలా కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సన్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు , యువకులు పాల్గొన్నారు.
- విశాఖపట్నం,న్యూస్‌లీడర్

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖ రూరల్
విశాఖపట్నం
శనివారం 27-1-2018

105 మందికి ఉచిత కంటి పరీక్షలు

చోడవరం, న్యూస్‌లీడర్: విశాఖ స్టీల్ ప్లాంట్ సీఎస్ఆర్ యాక్టివిటీస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలను శుక్రవారం మండలంలోని గోవాడ గ్రామంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గోవాడ, అంభేరుపురం గ్రామాలకు చెందిన రోగులు 105 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. వీరికి ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేస్తామని స్టీల్‌ప్లాంట్ ఫైనాన్సియల్ మేనేజర్ పి.పాలబాబు తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ లోకవరపు రామారావు గణతంత్ర వేడుకలలో భాగంగా శుక్రవారం తన సిబ్బందితో జాతీయ జెండాను ఎగురవేశారు. మాడుగుల పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ రాజాన ధనుంజయ్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ రామారావు తన సిబ్బందితో కలిసి జెండా ఎగురవేసి విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంచారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఓంద్రు గంగమ్మ, వైస్ ఎంపీపీ పెరుమాళ్ల వెంకటరావు, ఆఫీసు సూపరింటెండెంట్ డేవిడ్ బేరాజ్జు, ఈవోపీఆర్డీ కె.అప్పారావుతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐ పి.నాగేశ్వరరావు ఎస్ఐ


నాగులాపల్లిలో గణతంత్ర వేడుకలు

కె.లక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ ఎం. అప్పారావు, ఎ.నారాయణరావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి జెండా ఎగురవేశారు. పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి చదరం రామ సత్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంగేటి లక్ష్మి, ఉప సర్పంచ్ వేమవరపు వెంకటరమణ, దంగేటి సూర్యారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునగపాకలో.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంవద్ద, తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ జి.రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ అల్లు స్వామి నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే నాగులాపల్లి హైస్కూల్‌వద్ద హెచ్ఎం కోటీశ్వరరావు జెండాను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దాసరి గౌరీలక్ష్మి, అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మళ్ల నాగసన్యాసిరావు, దొడ్డి వరహా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కే.డి.పేటలో.. గొలుగొండ మండల ఎ.ఎల్.పురం, పాతూరు, నాగాపురం, చోద్యం, కొంకశింగి తదితర గ్రామాల్లో 69వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఎ.ఎల్.పురం మేజరు పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ లగుడు పద్మ, కే.డి.పేట పోలీస్‌స్టేషన్లో సిఐ ఉదయ్‌కుమార్, అటవీకార్యాలయంలో రేంజర్ మహమ్మద్ షఫీ జాతీయజెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రతీ పౌరుడు గణతంత్ర దినోత్సవాన్ని ఒక పండుగలా జరుపుకోవాలన్నారు. గణతంత్ర యొక్క విశిష్టతను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలను పంచారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్. రమేష్ పాల్గొన్నారు.

రావికమతంలో.. మండలంలో రిపబ్లిక్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిద్దయ్య, ఎంపిడిఓ కార్యాలయంలో జయప్రకాశరావు, కొత్తకోట సర్కిల్ కార్యాలయంలో సిఐ కోటేశ్వరరావు పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అలాగే కొత్తకోట గ్రామంలో ప్రగతి యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహం వద్ద ఎంపిపి దంగేటి రామకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే మండలంలో గల పలు ప్రభుత్వ, ప్రైవేటు


జెండా ఎగురవేస్తున్న దృశ్యం

కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లో కూడా పతావిష్కరణ జరిగింది. గాంధీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన ఎంపిపి రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రంలో ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితామే నేడు స్వాతంత్రంగా జీవించేందుకు దోహదపడిందన్నారు. ప్రతీ ఒక్కరూ వారు అడుగుజాడల్లో నడవాలని, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.

రోలుగుంటలో.. రోలుగుంటలో 69వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పెంటకోట అప్పలనాయుడు, ఎంపిడిఒ ఈఒఆర్‌డి రామ్మోహనరావు, పోలీస్‌స్టేషన్ ఎస్సై హరికృష్ణల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా రోలుగుంటలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ వేడుకలు జరిగాయి.

ఘనంగా గాంధీజీ తీర్ధ మహోత్సవం

రావికమతం, న్యూస్‌లీడర్ :
మండలంలో గల కొత్తకోటలో గాంధీ మహోత్మని తీర్ధ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పలువురు నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి దంగేటి రామకృష్ణ, కొత్తకోట సర్పంచ్ కోట నీలవేణిలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుని పేరున తీర్ధ మహోత్సవం చేయడం గర్వించదగిన విషయమన్నారు. దేశంలో ఎక్కడా జాతీయ నాయకుల పేరున తీర్ధ మహోత్సవాలు నిర్వహించడం అరుదుగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు గత 12 ఏళ్లుగా ఈ తీర్ధ మహోత్సవం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఇలాంటి


తీర్ధ మహోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లుఅర్పిస్తున్న దృశ్యం

కార్యక్రమాలకు ప్రతీ ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. తీర్ధం సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచే నేలవేషాలు, తప్పెటగుళ్ళు, కోలాటాలు ఏర్పాటు చేయగా మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

చోడవరం, న్యూస్‌లీడర్:
మండలంలోని అంకుపాలెం గ్రామంలో దుర్గాదేవి అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా రాష్ట్ర స్థాయి మహిళలు, జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. గురువారం రాత్రి ప్రారంభమైన పోటీలు శనివారంతో ముగిస్తాయి. రాష్ట్ర నలుమూలల నుంచి తొమ్మిది టీములు పోటీలో పాల్గొన్నాయి. ప్రారంభోత్సవంలో భాగంగా కృష్ణాజిల్లా, అనంతపురం జిల్లాల జట్టులు పోటీలో పాల్గొన్నాయి. రెండవ రోజు శుక్రవారం విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జట్ల మధ్య పోటీలు సాగుతున్నాయి. అలాగే జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలలో జిల్లా నలు మూలల నుంచి నలభై జట్లు పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం నిర్వహించే తీర్ధ మహోత్సవంలో విజేతలకు ప్రథమ బహుమతిగా మహిళలకు రూ.35వేలు, ద్వితీయ బహుమతి రూ.30లు, తృతీయ బహుమతి రూ.25వేలు బహుమతులను అందజేయనున్నారు. పురుషులకు ప్రథమ బహుమతిగా 15వేలు, 10వేలు, ఐదువేలు చొప్పున బహుమతులు అందించనున్నారు.

30న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు...
ఈ నెల 30న మండలంలోని గోవాడ గ్రామంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

ప్రతీ పౌరుడు దేశ ప్రగతికి కృషి చేయాలి
డీఎస్పీ వెంకటరమణ

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా శుక్రవారం రూరల్ ఎస్ఐ ఆదినారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకటరమణ జెండా ఆవిష్కరించి గాంధీజీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ప్రతీ పౌరుడు దేశ ప్రగతికి ఎంతో కృషి చేయాలని, దీనిలో ప్రధానంగా భారతదేశం అత్యున్నత దేశంలో ఒకటిగా నిలుస్తుందంటే ప్రతీ పౌరుడి కృషేనని అన్నారు. కార్యక్రమంలో రూరల్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ వెంకటరమణ

కొణతాల దీక్షకు సంఘీభావం

మునగపాక, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్రలోని పలు సమస్యలపై, విశాఖ రైల్వేజోన్‌పై రైలు దీక్ష చేస్తున్న మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు మద్దతుగా అనకాపల్లి, మునగపాకలలో సంఘీభావ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు తెలిపారు. దీనిలో భాగంగా 27వ తేదీన ఉదయం 7 గంటలకు జీవీఎంసీ కార్యాలయంవద్దగల మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి అనకాపల్లి రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మునగపాకలోకూడా రెండు రోజులు కొణతాలకు మద్దతుగా దీక్షలు చేపడుతున్నట్లు పెంటకోట రాము తెలిపారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని వారు కోరారు.

30న మెగా రక్తదాన శిబిరం

మునగపాక, న్యూస్‌లీడర్: ఈ నెల 30వ తేదీన మునగపాకలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైసీపీ నాయకులు తెలిపారు. మునగపాకలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బొడ్డేడ అప్పలనాయుడు, మళ్ల జోగారావు, కూనపల్లి రామ్మోహనరావు, పల్లె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులపై దాడి

మునగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని ఉమ్మలాడ శివారు ఇటుక బట్టీల సమీపంలో నిర్వహిస్తున్న మద్యం బెల్టుషాపుపై శుక్రవారం తన సిబ్బందితో దాడిచేసినట్లు ఎస్ఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. ఈ దాడిలో 90ఎంఎల్ 20 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ స్వామినాయుడు తెలిపారు.

సంక్షేమ పథకాలతో పేదలకు స్వాతంత్ర్యం : ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందినపుడే స్వాతంత్ర్యం సిద్ధించినట్లవుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ సందర్భంగా శ్రీగౌరీ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను ప్రారంభించారు. విరాళదాత కె.టి.ప్రకాష్‌ను ఎమ్మెల్యే పీలా గ్రంథాలయం తరుపున సత్కరించారు. శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సభ్యులు కాండ్రేగుల జగ్గారావు, దాడి రవికుమార్, బొడ్డేడ జగ్గఅప్పారావు, బి.ఆర్.ఎస్.అప్పలస్వామినాయుడు, కర్రి గంగాధర్, కర్రి హనుమంతరావు, ఆడారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాష్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే పీలా

ఉసురు తీసిన వైద్యం

మృతి చెందిన బాలింత
ప్రాణం ఖరీదు 2,500లు
తల్లిని కోల్పోయిన చిన్నారులు

చీడికాడ, న్యూస్‌లీడర్:
నిండు నూరేళ్ల జీవించాల్సిన బాలింత ఆర్ఎంపీ వైద్యుల పుణ్యమా అని 32ఏళ్లకే తనువు చాలించిన సంఘటన మండల కేంద్రంలో విషాదం నింపింది. సంఘటనకు సంబంధించి మృతురాలు భర్త అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. చీడికాడ శివారు కొండవీధికి చెందిన ఇలబోయిన చినదేముడు, ఈశ్వరమ్మ దంపతులకు మూడేళ్ల పాప, మూడు నెలలు పాప ఉన్నారు. అయితే రెండవ పాపకు చీడికాడ వైద్య కేంద్రంలో ప్రసవం జరిగింది. ప్రసవం జరిగినప్పటి నుంచి ప్రభుత్వ వైద్యం సక్రమంగా అందకపోవడంతో కాళ్ళ చేతుల వాపులు ప్రారంభమయ్యాయి. దీంతో చీడికాడకు చెందిన ఆర్ఎంపీ వైద్యుడు రాజును ఆశ్రయించగా మలేరియా, టైఫాయిడ్ ఉందని చికిత్స ప్రారంభించారు. రెండు నెలలు చికిత్సలు చేసినప్పటికీ ఫలితం లేకపోగా పరిస్థితి విషమించిందంటూ చోడవరం తరలించాలని వైద్యుల సూచించారు. చినదేముడు తన భార్యను తీసుకొని చోడవరంలో గల జగ్గారావు ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స చేసిన వైద్యులు ఇందిరమ్మకు మలేరియా, టైఫాయిడ్ లేదని కిడ్నీ ఫెయిల్ అయిందని కేజీహెచ్‌కు తీసుకెళ్లమన్నారు. కేజీహెచ్‌కు తీసుకెళ్లగా అక్కడ పరీక్షించిన వైద్యులు కిడ్నీ ఫెయిల్ అయిందని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని చెప్పి వైద్యం ప్రారంభించగా ఈశ్వరమ్మ మృతి చెందిందన్నారు. ఆర్ఎంపీ వైద్యులు ముందే చెప్పి ఉంటే తన భార్య బతికి ఉండేదని తమ పిల్లలకు తల్లి దక్కేదని ఆవేదన చెందారు. అతని నిర్లక్ష్య దోరణి వలన నా భార్య చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే చినదేముడు భార్య మృతి చెందిందని తెలుసుకున్న ఆర్ఎంపీ వైద్యుడు రాజు మరొక ఆర్ఎంపీతో, గ్రామ పెద్దలతో కలిసి ఈ విషయాన్ని బయటకు చెప్పవద్దు, మీరు కష్టాలలో ఉన్నారంటూ రూ.2500లు ఇవ్వడమే కాకుండా గ్రామ పెద్దల సమక్షంలో రాజీ కుదిర్చారు. గ్రామానికి వెళ్లిన లీడర్ విలేకరికి ఈ విషయం చెప్పి తమ న్యాయం చేయాలని కోరారు.

ఉపాధ్యాయురాలి కుటుంబానికి అండగా టీచర్లు


ఆర్థికసాయం అందిస్తున్న వైస్ ఎంపీపీ తదితర్లు

కె.కోటపాడు, న్యూస్‌లీడర్:
సాటి ఉపాధ్యాయ కుటుంబానికి అండంగా నిలిచి ఆర్థికసాయం అందచేసిన టీచర్లందరూ అభినందనీయులని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బందారు మంగపతి అన్నారు. గూడెంకొత్తవీధిలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ అనారోగ్యంతో రెండునెలలక్రితం మరణించిన కొయ్యూరు మండల దౌనూరుకు చెందిన సీపీఎస్ ఉద్యోగిని ఎం.రత్నకుమారి కుటుంబానికి ఆర్థిసాయంగా మండలంలోని ఉపాధ్యాయులందరూ రూ.21,400ల సమాకూర్చారు. మృతురాలు కుమార్తెలు ముగ్గురుపేరిట రూ.7,000లు వంతున పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసిన పుస్తకాలను ఎంఈఓ మధుమూర్తి సమక్షంలో వైస్‌ఎంపీపీ చేతులమీదుగా మృతురాలి భర్తకు,కుమార్తెకు అందచేశారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆర్థికసాయం స్ఫూర్తి దాయకమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.కృష్ణకుమార్, కన్నూరు అప్పలనాయుడు, సూరెడ్డి శ్రీనివాస్, వంటాకు ప్రసాద్, ఎ.వి.జగన్నాథం, డెక్క వెంకునాయుడు బందారు రామసత్యం, బందారు పేరినాయుడు, తదితర్లు పాల్గొన్నారు.

కొణతాల దీక్షకు మద్దతుగా ర్యాలీ

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల బస్టాండ్ ఆవరణలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ రైలు దీక్షకు మద్దతుగా చీడికాడ జెడ్పీటీసీ పి.సత్యవతి, పీవీజీ కుమార్ ఆధ్వర్యంలో మాడుగుల బస్టాండ్ ఆవరణలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులచే విశాఖకు రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక హోదా కల్పించాలని నినాదాలు చేస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేవీ ఆలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పీవీజీ కుమార్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి బయలుదేరుతున్న కొణతాల రామకృష్ణ మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. రైలులో కొణతాల 48గంటలకు దీక్ష చేస్తారని ఆయన తెలిపారు. రైల్వేజోన్ విశాఖపట్నంలో వెంటనే ఏర్పాటు చేయాలని, ప్రత్యేక హోదా ఇవ్వాలని, గిరిజన విశ్వవిద్యాలయం వెంటనే ప్రారంభించాలని, విమ్స్‌ను ఎయిమ్స్‌గా మార్చాలని, పోలవరానికి నిధులు కేటాయించాలని ఈ సమస్యలన్నింటని ఢిల్లీలో కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లడానికే కొణతాల రామకృష్ణ దీక్ష చేస్తున్నారని పీవీజీ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దంగేటి సూర్యారావు, కనిశెట్టి నగేష్, పుట్టా బలరాం, దాసరి చిన్నారావు, బూడిపు ఘాటీలు, కొణతాల అభిమానులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా రిపబ్లిక్‌డే వేడుకలు

నక్కపల్లి, న్యూస్‌లీడర్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ లావణ్య, తహశీల్దార్ ఎస్.రాణీ అమ్మాజీ, నక్కపల్లి ఎస్సీ కాలనీలో సర్పంచ్ వీసం వెంకటలక్ష్మి, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపీఆర్డీ పీఎస్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, నక్కపల్లి ఎస్ఐ సింహాచలం, జెడ్పీటీసీ వెంకటరమణ, మండల సలహాదారు బాబ్జీ రాజు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు కొండబాబు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన


రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు

మాడుగుల, న్యూస్‌లీడర్:
62వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం పంచాయతీ సామాజిక భవనంలో భారత నిర్మాణ సేన ఆధ్వర్యంలో సంజీవని వాలంటరీ బ్లడ్ బ్యాంకు గాజువాక బుద్దాల నర్సింహమూర్తి సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ముందుగా భారతమాత విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుట్టా గంగయ్య, ఎంపీడీవో ఎస్.డేవిడ్‌రాజ్, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, భీమరశెట్టి పైడియ్యనాయుడు కలిసి పూలమాలలు వేసి జ్యోతిని వెలిగించారు. రక్తదాన శిబిరానికి ముందుగా మాడుగులకు చెందిన మద్దిల విజయ్, ఉమాశంకర్ దంపతులు ముందుగా రక్తదానం చేశారు. అనంతరం 30 మంది వరకు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీపట్టపు మహేష్‌కుమార్, సీహెచ్ మధు, దంగేటి మోహన్, బత్తుల మూర్తి, మీసాల పంతులు, బొడ్డేడ నాయుడు పాల్గొన్నారు.

28న ఆర్ఈసీఎస్ ఛైర్మన్‌గా మలసాల ప్రమాణ స్వీకారం

కశింకోట, న్యూస్‌లీడర్:
ఈ నెల 28వ తేదీన జరిగే ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణారావు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరావాలని టీడీపీ నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీ, వేగి గోపీకృష్ణ కోరారు. శుక్రవారం టీడీపీ పార్టీ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ మండలంలోని అధిక సంఖ్యలో జన సమీకరణ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, పెంటకోట రాము, ఆడారి నర్సింగరావు, పంచదార్ల సూరిబాబు, వేగి వెంకటరావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, మండల ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మురళీ, గోపీకృష్ణ

వ్యవసాయంపై రైతులు, శాస్త్రవేత్తల ముఖాముఖి

కె.కోటపాడు, న్యూస్‌లీడర్:
మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ రైతులు, శాస్త్రవేత్తలతో ముఖా ముఖికార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయసాంకేతిక యాజమాన్యసంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్. అప్పలస్వామి, 'డాట్' సెంటర్ కో- ఆర్డినేటర్ డాక్టర్ కె.మోష, వ్యవసాయ శాఖ చోడవరం అసిస్టెంట్ డైరెక్టర్ టి.సత్యనారాయణ, 'డాట్' సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ తేజేశ్వరరావు, దేవరాపల్లి మండల వ్యవసాయశాకాధికారి డి.అప్పారావు తదితర్లు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. వరి, వేరుశనగ, కాయగూరల తదితర పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, డాట్ సెంటర్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, సస్యరక్షణ, సబ్సిడీ, వ్యవసాయ యాంత్రీ కరణ, సూక్ష్మ పోషకాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో ఏటీఎం తమ్మునాయుడు, ఏఈఓ ఎం.లైలాదేవి, ఎంపీఈఓలుకె. రమణబాబు, జి.గణేష్,ఎ.అప్పలనాయుడు,ఎస్. వెంకటలక్ష్మి, ఎం.శ్రావనిసంధ్య తదితర్లు పాల్గొన్నారు.




అనకాపల్లి పట్టణంలో మలేరియా అధికారికగా పని చేస్తున్న మాదేటి పరమేశ్వరరావుకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమసేవా పురస్కారం లభించింది. కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఆ అవార్డును అందుకున్నారు. ఆయనకు అవార్డు లభించడం పట్ల ఏపీ ఎన్జీఓ నాయకులు కె.ఈశ్వరరావు, మండవం రవికుమార్, వెంకటేశ్వరరావు, వీవీవీఆర్వి సత్యనారాయణ అభినందనలు తెలిపారు.
– అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్

ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు
ఎమ్మెల్యే పీలా


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి రెండు కోట్ల 25 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లుగా ఉత్తర్వులు అందాయని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఈవో సుజాతతో కలిసి ఆయన మాట్లాడుతూ విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయం గాలిగోపురం వలే నూకాంబికఅమ్మవారి ఆలయం గాలిగోపురం కూడా అభివృద్ధి చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మళ్ల సురేంద్ర, టీఎస్ఎంకే జోగినాయుడు, బొలిశెట్టి శ్రీనివాసరావు, ఆడారి జగన్నాథరావు, మళ్ల శ్రీరాములు, పచ్చికూర రాము తదితరులు పాల్గొన్నారు.

గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న మాజీ మంత్రి కొణతాల


మాజీ మంత్రి కొణతాలను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్:
గవరపాలెం సతకంపట్టు వద్ద గల శ్రీ గౌరీ పరమేశ్వరులను మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ శుక్రవారం ఉదయం దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. వీరికి ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావునాయుడు సాదరంగా స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొణతాల మురళీకృష్ణ, పీవీ రమణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, బుద్ధ రాజేష్, చిరంజీవి, సూరిశెట్టి నరసింగరావు (పైసా) పాల్గొన్నారు.


అడ్డురోడ్డు ఎఎస్ఐ డి. రామ్మోహన్‌కు గణతంత్ర దినోత్సవ పురస్కారం లభించింది. ఆయన అందించిన ఉత్తమ సేవలను అబినందిస్తూ పోలీసు బ్యారెక్స్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ మెరిట్ సర్టిఫికెట్‌ను అందజేశారు.గతంలో కూడా మోహన్ పలు అవార్డులను అందుకున్నారు.
– అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్